వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
మంగళవారం, జనవరి 6, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



## టారిఫ్‌లతో రూ.49.8 లక్షల కోట్లు ఆర్జించాం: ట్రంప్ ప్రకటన

టారిఫ్‌ల ద్వారా 600 బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చిందన్న ట్రంప్

# చివరి ప్రసంగమంటూ బీఆర్‌ఎస్‌పై బాంబ్ పేల్చిన కవిత

**శాసనమండలిలో ఇదే తన చివరి ప్రసంగం అంటూ మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత సంచలన కామెంట్స్**

**ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని,బలమైన శక్తిగా మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కవిత శపథం**

**తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్‌కు కవిత విజ్ఞప్తి**



హైదరాబాద్, జనవరి 5 : తెలంగాణ శాసనమండలి సమావేశాలకు కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆమె.. ఇదే తన చివరి ప్రసంగం అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఇదే సమయంలో తన రాజకీయ భవిష్యత్‌పై, తాను ఎదుర్కొన్న పరిస్థితులపై, బీఆర్ఎస్ పార్టీపై హాట్ కామెంట్స్ చేశారు.బీఆర్ఎస్ పార్టీపై ఊహించని రీతిలో విరుచుకుపడ్డారు కవిత. తన కింద నాయకులు చేస్తోన్న దురాగతాలను కేసీఆర్ గమనించడం లేదన్నారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చటాన్ని తాను అంగీకరించలేదన్నారు కవిత. తెలంగాణలో ఏం సాధించిందని.. బీఆర్ఎస్ జాతీయ రాజకీయాలకు వెళ్లిందంటూ తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు కవిత. బీజేపీ తనను జైలుకు పంపితే.. బీఆర్ఎస్ నాయకులు తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటరిగా మూడేళ్లు ఈడీతో తాను పోరాటం చేశానన్నారు.పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శిస్తే పెద్ద నాయకులు ఎందుకు మాట్లాడటం లేదంటూ కవిత సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్‌ను కాపాడుకోలేని పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత? అని అన్నారు. హరీష్ రావు అవినీతి పరుడంటూ కవిత ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ రాజ్యాంగం పెద్ద జోక్ అని సెటైర్లు వేశారు. పార్టీ నడిపే పద్ధతి ఇది కాదని.. నైతికత లేని పార్టీ బీఆర్ఎస్ అంటూ శాసనమండలి సాక్షిగా దుమ్మెత్తిపోశారు. కనీసం సంజాయిషీ కూడా అడగకుండా తనను సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు కవిత. ఃనా ఇద్దరి కొడుకుల మీద ఒట్టు వేసి చెప్తోన్న.. బీఆర్ఎస్‌తో నాది ఆస్తుల పంచాయితీ కాదు.. ఆత్మగౌరవ పంచాయితీః అని కవిత స్పష్టం చేశారు.

**కవిత ఇంకా ఏమన్నారంటే..**

ఃప్రశ్నిస్తే.. బీఆర్ఎస్ పార్టీలోని కొందరు నాపై కక్ష కట్టారు. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. పదవుల కోసం బీఆర్ఎస్ పార్టీలోకి పోలేదు. పార్టీలో.. ప్రభుత్వంలో అవినీతిని ప్రశ్నించాను. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. ఉద్యమకారులకు ఆర్థికసాయం చేద్దామంటే నా మాట వినలేదు. ఇసుక దందాల కోసమే నేరెళ్ళ దురాగతం జరిగింది. తెలంగాణ వచ్చాక కూడా బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరవకపోవటం అవమానకరం. సొంత సంస్థ జాగృతి ద్వారా తెలంగాణ ఉద్యమంలో పనిచేసి గుర్తింపు సంపాదించుకున్నాను. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావాల్సిన పరిస్థితి ఉంది. ఉద్యమకారులు మాటలు కేసీఆర్‌కు చేరనివ్వటం లేదు. నిజామాబాద్ ఎంపీ టైిట్ కోసం బీఆర్ఎస్‌ను అడుక్కోలేదు. ఉద్యమంలో పార్టీలకు అతీతంగా కష్టపడ్డాను. తెలంగాణ జాగృతి సంస్థతో రాజకీయాల్లోకి వచ్చాను. బతుకమ్మ పండుగను ముందుకు తీస్తుళ్ళాను. సెప్టెంబర్ 3న ఛైర్మన్ ఫార్మాట్‌లో రాజీనామా చేశాను. నీళ్ళ విషంలో గత పాలకులు చేసిన తప్పుః అంటూ సంచలన కామెంట్స్ చేశారు కవిత.


# జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం

**: ఏపీ సీఎం చంద్రబాబు**

**తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమన్న చంద్రబాబు**

**కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం చేసి తీరతామని స్పష్టీకరణ**

**తెలంగాణ సుప్రీంకోర్టుకు ౚ వెళ్లినవేళ సీఎం కీలక వ్యాఖ్యలు**



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్న నదీ జలాల పంపకాల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుందామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమని, ఐక్యంగా ఉంటేనే దేశంలో అగ్రస్థానానికి చేరుకోగలమని ఆయన అన్నారు. సోమవారం గుంటూరులో జరిగిన మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయన ప్రసంగించారు. పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఆపాలంటూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రతి ఏటా 3,000 టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో వృథగా కలుస్తున్నాయని,

(మిగతా 2వ పేజీలో)

# సామరస్యంగా పరిష్కరించుకోండి

**ఏపీ-తెలంగాణ మధ్య గోదావరి జలాల వివాదంపై సుప్రీంకోర్టు హితవు**

**న్యాయపోరాటాలకన్నా పరస్పర చర్చలే శ్రేయస్కరమన్న ధర్మాసనం**


**మధ్యవర్తిత్వం సహా మూడు ప్రత్యామ్నాయ మార్గాల ప్రతిపాదన**

**పోలవరంఉనల్లమల సాగర్‌పై తెలంగాణ గట్టిపట్టు**

**అనుమతులు లేకుండా ముందుకెళ్లిందంటూ ఆరోపణలు**

**భవిష్యత్తులో ప్రాజెక్టు ఆగితే ప్రజాధనం వృథ : సీజేఐ వ్యాఖ్య**

**తదుపరి విచారణ ఈ నెల 12కి వాయిదా**



న్యూఢిల్లీ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య గోదావరి నదీజలాల పంపిణీ విషయంలో తలెత్తిన వివాదం మరోసారి జాతీయ స్థాయిలో చర్చకు దారితీసింది. ఈ అంశాన్ని న్యాయస్థానాల మెట్లెక్కిస్తూ సంవత్సరాల పాటు లాగడం కంటే పరస్పర అవగాహనతో, చర్చల ద్వారా పరిష్కరించుకోవడమే ఉత్తమమని సుప్రీంకోర్టు స్పష్టంగా సూచించింది. ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న ఈ సున్నితమైన వివాదంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విస్తృతంగా విచారణ జరిపి, సమస్యకు శాంతియుత ముగింపు సాధించే దిశగా మార్గదర్శక వ్యాఖ్యలు చేసింది. పోలవరం ప్రాజెక్టుతో అనుసంధానంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 'పోలవరంఉనల్లమల సాగర్ణ ఎత్తిపోతల పథకం నిబంధనలకు విరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం ఆరోపిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గోదావరి ట్రిబ్యునల్ నిర్ణయాల ప్రకారం తమకు కేటాయించిన జలాలపై ఈ ప్రాజెక్టు ప్రభావం చూపుతుందని, వరద జలాల పేరుతో తమ వాటా నీటిని మళ్లించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలంగాణ వాదించింది. ఈ మేరకు తక్షణమే జోక్యం చేసుకుని ప్రాజెక్టు సంబంధిత ప్రక్రియలను నిలిపివేయాలని కోర్టును కోరింది. తెలంగాణ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాదులు, కేంద్ర జల సంఘం నుంచి అవసరమైన అనుమతులు పొందకుండానే ఏపీ ప్రభుత్వం ముందడుగు వేసిందని పేర్కొన్నారు. సమగ్ర ప్రాజెక్టు నివేదిక ఆమోదం పొందకముందే టెండర్ల ప్రక్రియ చేపట్టడం ద్వారా నిబంధనలను ఉల్లంఘించిందని ఆరోపించారు. ఇలాంటి చర్యలు కొనసాగితే రాష్ట్రానికి కేటాయించిన గోదావరి జలాలపై తీవ్రమైన ప్రభావం పడుతుందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనికి ప్రతిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ వాదనను బలంగా వినిపించింది. ప్రస్తుతం ప్రాజెక్టు నిర్మాణ దశకు చేరుకోలేదని, కేవలం ప్రీఉఫీజిబిలిటీ నివేదికలు, డీపీఆర్ తయారీ కోసం సర్వేలు, ప్రణాళికా చర్యలు మాత్రమే కొనసాగుతున్నాయని స్పష్టం చేసింది. గోదావరి నుంచి సముద్రంలో వృథగా కలిసిపోతున్న నీటిని కరువు ప్రాంతాలకు తరలించాలన్నదే తమ ఉద్దేశమని, ఇది పూర్తిగా రాష్ట్ర అంతర్గత అవసరాల కోసం చేపడుతున్న చర్య అని ఏపీ తరఫు న్యాయవాదులు వివరించారు. వాదనలు సాగుతున్న

(మిగతా 2వ పేజీలో)



**సమాజ మార్పుకు దారిచూపిన**

# పూలే దంపతులు

**నేటి యువతకు మార్గదర్శకంగా నిలిచే జీవిత గాథ: సీఎం రేవంత్**

**కుల సంకెళ్లను విరిచిన పోరాటానికి తెరపై ప్రతిరూపం**

**మహిళా విద్య కోసం త్యాగాలను చూపించిన చిత్రం**

**మంత్రివర్గ సభ్యులతో కలిసి సినిమా వీక్షించిన సీఎం**

**సామాన్య ప్రయాణం.. ఆర్టీసీ బస్సులో థియేటర్‌కు వెళ్లిన నేతలు**

హైదరాబాద్, జనవరి 5 : సామాజిక చైతన్యాన్ని పెంపొందించే కథలతో తెరకెక్కే చిత్రాలు యువతలో ఆలోచనా విధానాన్ని మార్చగలవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. సామాజిక సంస్కరణల కోసం జీవితాంతం పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే జీవిత కథ ఆధారంగా రూపొందిన 'పూలే' చిత్రాన్ని సీఎం తన మంత్రివర్గ సహచరులు, శాసనసభ్యులు, మండలి సభ్యులతో కలిసి సోమవారం వీక్షించారు. సినిమా అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి, కుల వివక్షను ప్రశ్నిస్తూ పూలే దంపతులు సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. మహిళలకు విద్య అందించాలనే సంకల్పంతో వారు ఎదుర్కొన్న అవమానాలు, అడ్డంకులు ఈ చిత్రంలో స్పష్టంగా ప్రతిబింబించాయని చెప్పారు. సమాజంలో మార్పు తీసుకురావాలంటే ఎంతటి ధైర్యం, నిబద్ధత అవసరమో ఈ సినిమా చాటి చెప్పిందని పేర్కొన్నారు. ఇటువంటి కథలు నేటి తరానికి ఆలోచనాత్మక శక్తిని అందిస్తాయని సీఎం అభిప్రాయపడ్డారు. శాసనసభ సమావేశాలు ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి తన సహచర మంత్రులతో కలిసి సాధారణ ప్రయాణికుడిలా

(మిగతా 2వ పేజీలో)

# పచ్చని భూమిలో అగ్నికణాలు

**కోనసీమలో మరోసారి చెలరేగిన భూగర్భ అగ్నిప్రమాదం**

**వంద అడుగుల ఎత్తుకు ఎగసిన జ్వాలలు, దద్దరిల్లిన గ్రామాలు**

**డ్రిల్లింగ్ రిగ్ వద్ద అకస్మాత్తుగా వెలువడిన వాయు విస్ఫోటనం**

**భయంతో ఇళ్లను వదిలి పారిపోయిన ప్రజలు**

**కొబ్బరి తోటలు, సాగు భూములు కాలి భస్మం**

**జనావాసాలకు దూరంగా ఉండటంతో తప్పిన ప్రాణనష్టం**

**రెండు గ్రామాల ప్రజలను తరలించిన అధికారులు**

**బావిని పూర్తిగా మూసివేసే అవకాశంపై ఓఎన్జీసీ సంకేతాలు**



మలికిపురం : పచ్చదనానికి పెట్టిందిపేరు అయిన కోనసీమ మరోసారి ఉలిక్కిపడింది. భూగర్భంలో దాగి ఉన్న అగ్ని ఒక్కసారిగా బయటకు ఉప్పొంగి, ప్రశాంతంగా ఉన్న గ్రామీణ జీవనాన్ని భయానక దృశ్యంగా మార్చింది. చమురు, సహజవాయు అన్వేషణలో భాగంగా జరుగుతున్న డ్రిల్లింగ్ సమయంలో అకస్మాత్తుగా గ్యాస్ లీక్ కావడంతో ఒక్కసారిగా భారీ మంటలు ఎగిసిపడ్డాయి. అధిక పీడనంతో వెలువడిన వాయువు కారణంగా జ్వాలలు వంద అడుగుల ఎత్తుకు చేరి, చుట్టుపక్కల ప్రాంతాలను దహనం చేశాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని మలికిపురం మండలం పరిధిలో ఉన్న ఇరుసుమండ సమీపంలోని 'మోరి ఫీల్డ్ఉ5' ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సోమవారం మధ్యాహ్నం మొదలైన ఈ విస్ఫోటనం తీవ్రత క్రమంగా పెరిగింది. మొదట స్వల్పంగా వాయువు బయటకు రావడంతో ఆందోళన మొదలైనా, అరగంట వ్యవధిలోనే పెద్ద శబ్దంతో మంటలు విస్తరించాయి. దాదాపు 25 మీటర్ల పరిధిలో అగ్నికీలలు విరుచుకుపడి, ఆ ప్రాంతాన్ని దగ్ధం చేశాయి. గతంలో పాశర్లపూడి ప్రాంతంలో జరిగిన బ్లోఅవుట్‌ను ఈ దృశ్యాలు మళ్లీ గుర్తు చేశాయి. ఘటన చోటుచేసుకున్న వెంటనే సమీప గ్రామాల ప్రజల్లో తీవ్ర భయాందోళన నెలకొంది. ఇళ్లకు తాళాలు వేసి, పిల్లలుఉపెద్దలతో కలిసి ప్రాణాలు దక్కించుకునేందుకు పరుగులు తీశారు. పశువులను కూడా వదిలేసి

(మిగతా 2వ పేజీలో)

# పచ్చని భూమిలో అగ్నికణాలు



సురక్షత ప్రాంతాల వైపు తరలిపోయారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన జిల్లా యంత్రాంగం హుటాహుటిన స్పందించింది. అధికార యంత్రాంగం, అగ్నిమాపక సిబ్బంది, రెవెన్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. ఈ ప్రాంతంలో గతంలో, 1993లో, ఓఎన్జీసీ సంస్థ డ్రిల్లింగ్ చేపట్టి అనంతరం బావిని మూసివేసింది. ఆ తర్వాత 2024లో ఈ బావిని డీప్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సబ్‌లీజుకు అప్పగించారు. ఇటీవల మళ్లీ ఈ బావిలో లోతుగా డ్రిల్లింగ్ చేయడానికి ప్రయత్నించగా, సుమారు 2.7 కిలోమీటర్ల లోతులో ఉన్న వాయు, చమురు నిల్వలపై ఒత్తిడి ఒక్కసారిగా విడుదలై ఈ విపత్తుకు దారితీసినట్లు అధికారులు భావిస్తున్నారు. మొదట గ్యాస్ లీక్ అయినప్పటికీ, కొద్దిసేపటికి మరో విస్ఫోటనం సంభవించి పరిస్థితి మరింత విషమంగా మారింది. భూగర్భ పొరల్లో భారీగా చమురు, సహజవాయు నిల్వలు ఉన్నట్లు ప్రాథమిక అంచనాలు సూచిస్తున్నాయి. దాదాపు 30 నుంచి 40 మిలియన్ టన్నుల వరకు వాయు, చమురు నిక్షపాలు ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఈ కారణంగానే ప్రస్తుతం మంటలను పూర్తిగా అదుపు చేయడం కష్టసాధ్యంగా మారింది. పైపులైన్ వ్యవస్థ పూర్తిగా కూలిపోయినా లేదా మొత్తం గ్యాస్ రిజర్వాయర్‌లో పీడనం తగ్గినా తప్ప మంటలు ఆగే అవకాశం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మంటల తీవ్రతతో డ్రిల్లింగ్ సైట్‌లో ఉన్న రిగ్ పరికరాలు, వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమీపంలోని కొబ్బరి చెట్లు, సాగు భూములు కాలి బూడిదయ్యాయి. మంటలను నియంత్రించేందుకు సమీపంలోని ప్రధాన కాల్వ నుంచి భారీగా నీటిని పంపించే ప్రయత్నాలు అధికారులు చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి అగ్నిమాపక శకటాలు, వాటర్ ట్యాంకులు సంఘటన స్థలానికి చేరుకున్నాయి. ఈ ఘటనపై స్పందించిన జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్, మరో 24 గంటల్లో పరిస్థితిపై స్పష్టత వచ్చే అవకాశముందని తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా ఒక కిలోమీటర్ పరిధిలోని ఇరుసుమండ గ్రామంతో పాటు సరిహద్దు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించినట్లు చెప్పారు. లక్కవరం, గుబ్బలపాలెం ప్రాంతాల్లో తాత్కాలిక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వందల మందికి ఆశ్రయం కల్పించారు. విద్యుత్ సరఫరాను కూడా ముందు జాగ్రత్తగా నిలిపివేశారు. ఓఎన్జీసీ సంస్థ ఈ ఘటనపై ప్రకటన విడుదల చేస్తూ, పరిస్థితిని నియంత్రించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపింది. అవసరమైతే ఈ బావిని పూర్తిగా మూసివేసే నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. సంక్షభ నిర్వహణ బృందాలను రంగంలోకి దించి, అంతర్జాతీయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. ప్రజల భద్రతే అత్యంత ప్రాధాన్యత అని, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని సంస్థ పేర్కొంది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఆరా తీశారు. మంత్రులు, అధికారులతో మాట్లాడి మంటలను అదుపులోకి తెచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోనసీమలో చోటుచేసుకున్న ఈ అగ్నిప్రమాదం, సహజ వనరుల అన్వేషణలో భద్రతా ప్రమాణాలపై మరోసారి గంభీర చర్చకు దారి తీస్తోంది.

# పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించం: మంత్రి ఉత్తమ్

**పోలవరం-నల్లమల లింక్ ప్రాజెక్టును అడ్డుకుంటామన్న మంత్రి ఉత్తమ్**

**ఇది ట్రైబ్యునల్ అవార్డుకు, నిబంధనలకు విరుద్ధమని స్పష్టీకరణ**

**ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తున్నామన్న ప్రభుత్వం**

**సీడబ్ల్యూసీ లేఖపై బీఆర్ఎస్ ఆరోపణలను తోసిపుచ్చిన మంత్రి**

**రాయలసీమ లిఫ్ట్ పనులను ఆపింది తామేనని వెల్లడి**




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టాలని భావిస్తున్న పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కరాఖండిగా చెప్పారు. ఈ ప్రాజెక్టును కచ్చితంగా అడ్డుకుని తీరుతామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలు గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్-1980 అవార్డుకు, అంతర్రాష్ట్ర జల నిబంధనలకు స్పష్టంగా విరుద్ధమని అన్నారు. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చూపిస్తున్న లేఖ, కేవలం సమాచారం కోసం కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) పంపిన అంతర్గత లేఖ మాత్రమేనని, దానికి ఆమోదం తెలిపినట్టు కాదని తోసిపుచ్చారు. తెలంగాణ ప్రయోజనాలపై ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఇప్పటికే గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), పోలవరం ప్రాజెక్ట్ అథరిటీ, సీడబ్ల్యూసీ, కేంద్ర జలశక్తి శాఖలకు లేఖలు రాశామని, ఈ సంస్థలన్నీ తెలంగాణ వాదనతో ఏకీభవించాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తున్నామని, తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీని నియమించామని ఉత్తమ్ వెల్లడించారు. నేడు జరగాల్సిన వాదనలు వచ్చే సోమవారానికి వాయిదా పడ్డాయని, రిట్ పిటిషన్‌ను సూట్ పిటిషన్‌గా మార్చి దాఖలు చేయాలని కోర్టు నుంచి సూచన అందిందని తెలిపారు. వచ్చే వాయిదాకు తానే స్వయంగా హాజరై స్టే ఆర్డర్ కోరతామని చెప్పారు. తెలంగాణ మాత్రమే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు కూడా ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను నిలిపివేయించడంలో సఫలమైందని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ఆ ప్రాజెక్టు ఆగిపోయిందన్నారు. పదేళ్ల పాలనలో జలవనరుల నిర్వహణలో బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు.

# బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ నుంచి తోకముడిచారు: శ్రీధర్‌బాబు




**ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పి అసెంబ్లీ నుంచి జారుకుందని విమర్శ**

**బీఏసీ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు యక్ష ప్రశ్నలు వేశారన్న మంత్రి**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ శాసనసభ్యులు తోక ముడిచారని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని చెప్పిన ప్రతిపక్షం అసెంబ్లీ నుంచి జారుకుందని ఆయన ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బీరాలు పలికారని అన్నారు. సభాపతిని అవమానపరిచేలా వారు వ్యవహరించినందుకు వారిపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. బీఏసీ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు యక్ష ప్రశ్నలు వేశారని అన్నారు. కానీ ఇప్పుడు మాత్రం సభలో కనిపించడం లేదని విమర్శించారు. శాసనసభలో ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగే సమయంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు గైర్హాజరు కావడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకే ప్రభుత్వం కృష్ణా జలాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేసిందని వెల్లడించారు. ప్రతిపక్షనికి అభ్యంతరాలు ఉంటే సభలో చెప్పాలి కానీ బయట మాట్లాడటమేమిటని ఆయన ప్రశ్నించారు.


# టారిఫ్‌లతో రూ.49.8 లక్షల కోట్లు ఆర్జించాం: ట్రంప్ ప్రకటన

**టారిఫ్‌ల ద్వారా 600 బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చిందన్న ట్రంప్**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం టారిఫ్‌ల విధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. టారిఫ్‌ల (సుంకాలు) ద్వారా తమ దేశానికి 600 బిలియన్ డాలర్లకు పైగా ఆదాయం వచ్చిందని, త్వరలో మరిన్ని నిధులు రానున్నాయని ఆయన ప్రకటించారు. భారత కరెన్సీలో దీని విలువ సుమారు రూ.49.8 లక్షల కోట్లు. ఈ విధానం వల్ల దేశం ఆర్థికంగా బలపడటమే కాకుండా, జాతీయ భద్రత కూడా మెరుగుపడిందని ట్రంప్ వాదించారు. సుప్రీంకోర్టులో రానున్న కీలక తీర్పు నేపథ్యంలో మీడియా ఈ అంశాన్ని తక్కువ చేసి చూపుతోందని ఆయన ఆరోపించారు. తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ఆయన ఒక పోస్ట్ చేశారు. ‹మేం టారిఫ్‌ల ద్వారా 600 బిలియన్ డాలర్లకు పైగా వసూలు చేశాం. కానీ ఫేక్ న్యూస్ మీడియా దీని గురించి మాట్లాడటానికి ఇష్టపడటం లేదు. ఎందుకంటే వారు మన దేశాన్ని ద్వేషిస్తారు, అగౌరవపరుస్తారు. సుప్రీంకోర్టులో రానున్న అత్యంత కీలకమైన టారిఫ్‌ల నిర్ణయాన్ని ప్రభావితం చేయడానికే మీడియా ఇలా చేస్తోంది› అని ట్రంప్ ఆరోపించారు. టారిఫ్‌ల వల్లే అమెరికా మునుపెన్నడూ లేనంతగా ఆర్థికంగా, జాతీయ భద్రతాపరంగా బలంగా ఉందని, ప్రపంచంలో గౌరవం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. 2025 జనవరిలో అధికారంలోకి వచ్చిన వెంటనే ట్రంప్, ఆయన బృందం టారిఫ్‌లను జాతీయ భద్రత, విదేశాంగ విధాన సాధనంగా ఉపయోగించడం ప్రారంభించడం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రపంచంలోని పలు దేశాల నుంచి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై భారీ సుంకాలు విధించారు. ముఖ్యంగా భారత ఉత్పత్తులపై 50 శాతం టారిఫ్ విధించారు. ఈ నేపథ్యంలో భారత్ తన ఎగుమతుల కోసం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోందని 'సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్' పత్రిక ఒక కథనంలో పేర్కొంది. అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, ఇతర దేశాలకు ఎగుమతులను విస్తరించేందుకు భారత్ ప్రణాళికలు రచిస్తోందని, ఈ విధానం రానున్న రోజుల్లో మరింత వేగవంతం కానుందని ఆ కథనం హైలైట్ చేసింది. భారత్‌కు అమెరికా అతిపెద్ద ఎగుమతి మార్కెట్ గా ఉంది. మన దేశ మొత్తం వస్తు ఎగుమతుల్లో దాదాపు 18 శాతం అమెరికాకే వెళుతున్నాయి. గార్మెంట్స్, లెదర్ ఉత్పత్తులు వంటివి ఇందులో ప్రధానమైనవి. అయితే, వ్యవసాయం, డెయిరీ వంటి సున్నితమైన రంగాల్లో అమెరికా ఉత్పత్తులకు ద్వారాలు తెరిచే విషయంలో భారత్ దృఢమైన వైఖరితో ఉండటంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరడంపై సందేహాలున్నాయి.

## జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం



గతేడాది కృష్ణా, గోదావరి నుంచి ఏకంగా 6,282 టీఎంసీల నీరు సముద్రంపాలైందని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని నదులన్నింటినీ అనుసంధానం చేయాల్సిందేనని, కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గోదావరిలో పుష్కలంగా ఉన్న నీటిని తెలంగాణ వినియోగించుకుని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకున్నప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని అన్నారు. తెలుగు ప్రజలంతా ఐక్యంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని, రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను శాశ్వతంగా పరిష్కరించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు అనేక ప్రాజెక్టులు చేపట్టి సాగునీటి వ్యవస్థకు బాటలు వేశారని చంద్రబాబు కొనియాడారు. నాగార్జున సాగర్ జలాలను సద్వినియోగం చేసుకునేందుకు ఎన్టీఆర్ ఎస్ఎల్‌బీసీ, ఎస్ఆర్‌బీసీ కాలువలు నిర్మించారని గుర్తుచేశారు. ఆ తర్వాత తాను ముఖ్యమంత్రిగా కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేశానని తెలిపారు. కృష్ణా డెల్టా ఆధునికీకరణతో నీటిని ఆదా చేసి, తెలంగాణకు 20 టీఎంసీల నీటిని కేటాయించి భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేశామని వివరించారు. గోదావరి నదిపై అలీ సాగర్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను కూడా చేపట్టామని తెలిపారు.

## సామరస్యంగా పరిష్కరించుకోండి

సమయంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక ప్రశ్నలు సంధించారు. ప్రస్తుతం ఇది ప్రణాళిక దశలోనే ఉందని చెప్పినా, భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు నిబంధనలకు విరుద్ధమని తేలితే ఇప్పటివరకు ప్రణాళికలు, సర్వేలు, డాక్యుమెంటేషన్‌పై ఖర్చు చేసిన ప్రజల సొమ్ము వృథ అవుతుందన్న ఆందోళనను వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ముందుగానే పరిష్కార మార్గాలు అన్వేషించాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇరు రాష్ట్రాల ముందుకు మూడు స్పష్టమైన ప్రత్యామ్నాయాలను ప్రతిపాదించింది. మొదటిదిఃఈ వివాదాన్ని ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్‌గా మార్చి సమగ్ర విచారణ జరపడం. రెండవదిఃకేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాటు చేసిన హై పవర్ కమిటీకి నిర్ణయాధికారాలు కల్పించి, అవసరమైతే ప్రాజెక్టుపై తాత్కాలిక ఆంక్షలు విధించే అవకాశం ఇవ్వడం. మూడవది న్యాయపోరాటాలకు వెళ్లకుండా ఇరు రాష్ట్రాల ప్రతినిధులు నేరుగా చర్చలకు దిగుతూ మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవడం. ఈ మూడు మార్గాల్లో ఏది అనుసరించాలన్నదానిపై తమ ప్రభుత్వ నిర్ణయాన్ని తెలియజేయడానికి సమయం కావాలని తెలంగాణ ప్రభుత్వం కోరడంతో, సుప్రీంకోర్టు తదుపరి విచారణను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేసింది. గోదావరి వంటి కీలక నదీజల అంశంలో చట్టపరమైన పోరాటాలకన్నా రాజకీయ పరిపక్వత, పరస్పర విశ్వాసం, సంభాషణలే రాష్ట్రాల భవిష్యత్తుకు మేలు చేస్తాయన్న సంకేతాలను సుప్రీంకోర్టు ఈ సందర్భంగా స్పష్టంగా ఇచ్చినట్టయ్యింది.

## సమాజ మార్పుకు దారిచూపిన పూలే దంపతులు


ఆర్టీసీ బస్సులో ప్రయాణించి బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌కు చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజలకు చేరువగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ విధంగా ప్రయాణించినట్లు నేతలు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నలకు స్పందించిన సీఎం, సరదాగా వ్యాఖ్యలు చేస్తూ ఆ క్షణాన్ని మరింత హృద్యంగా మార్చారు. ఈ చిత్రంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా స్పందించారు. సమాజానికి మార్గనిర్దేశం చేసే గొప్ప సందేశం ఈ సినిమాలో ఉందని అన్నారు. మహిళల హక్కులు, విద్య కోసం పూలే దంపతులు చేసిన కృషి ఆదర్శనీయమని పేర్కొన్నారు. కులవివక్షను ఎదుర్కొంటూ సమానత్వాన్ని సాధించేందుకు వారు సాగించిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిచ్చేదేనని తెలిపారు. పూలే ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ చిత్రం కేవలం ఒక బయోపిక్‌గా మాత్రమే కాకుండా, సమాజాన్ని ఆలోచింపజేసే దర్పణంగా నిలుస్తుందని రాజకీయ నేతలు, ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు.

## బంగ్లాదేశ్‌లో మరో దారుణం.. హిందూ మహిళపై అత్యాచారం, జుట్టు కత్తిరింపు

**కలిగంజ్‌లో హిందూ వితంతు మహిళపై ఇద్దరు అత్యాచారం**

**డబ్బులు అడిగితే నిరాకరించడంతో జుట్టు కత్తిరింపు**

**ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు**




బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా మరో దారుణం చోటుచేసుకుంది. ఓ వితంతు హిందూ మహిళపై ఇద్దరు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడి, అనంతరం ఆమె జుట్టు కత్తిరించిన ఘటన కలకలం రేపుతోంది. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. కలిగంజ్‌లో బాధిత మహిళ రెండున్నరేళ్ల క్రితం షహీన్, అతని తమ్ముడి వద్ద కొంత భూమిని, ఇంటిని కొనుగోలు చేసింది. అప్పటి నుంచి షహీన్ ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధింపులకు గురిచేస్తున్నాడు. శనివారం సాయంత్రం షహీన్, అతని స్నేహితుడు హసన్ ఆమె ఇంట్లోకి చొరబడి అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం వారు ఆమెను డబ్బులు డిమాండ్ చేశారు. ఆమె నిరాకరించడంతో చెట్టుకు కట్టేసి జుట్టు కత్తిరించారు. నిందితులు ఈ ఉదంతాన్ని వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. బాధితురాలు స్పృహ కోల్పోవడంతో స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. కోలుకున్న అనంతరం ఆమె ఇద్దరిపై ఫిర్యాదు చేసింది. ఆసుపత్రిలో బాధితురాలి నుంచి ఫిర్యాదు స్వీకరించామని, నిందితులపై తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# హస్తకళలు, కళాకారులకు ఆదరణగా టిహెచ్డిసి

## ఎన్టీఆర్ స్టేడియంలో గోల్కొండ క్రాఫ్ట్ అండ్ టెక్స్టైల్ మేళ

సికింద్రాబాద్, జనవరి 05 (వాయిస్ టుడే ప్రతినిధి): హస్తకళలు గ్రామీణ ప్రాంతాల్లో జీవనాధారంగా ఉన్నటువంటి రోజుల్లో ప్రత్యుత్పత్తుల కు ఆదరణ కల్పించి, కళాకారుల నైపుణ్యాన్ని, చేతివృత్తులు చేసుకునేటువంటి వాళ్లకు ఆధరనగా తెలంగాణ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చిన్నపాటి క్లస్టర్ను ఏర్పాటు చేసి కలలను కళాకారులను ప్రోత్సహిస్తుందని తెలంగాణ హ్యాండీక్రాఫ్ట్స్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు సోమవారం ఇందిరా పార్క్ వద్ద గల ఎన్టీఆర్ స్టేడియం లో గోల్కొండ క్రాఫ్ట్ అండ్ టెక్స్టైల్ మేళాను ప్రారంభించారు. ఈమేళా ప్రారంభోత్సవానికి హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్ డిపార్ట్మెంట్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, తెలంగాణ నాబార్డ్ జనరల్ మేనేజర్ ఉదయ భాస్కర్, ఓ ఎస్ డి ఎస్ ఎం భాష, మేనేజర్ ఎండి మసూద్ అలీ లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ హస్తకల అభివృద్ధి సంస్థ రాష్ట్రంలో వివిధ హస్తకళలో నైపుణ్యం గల కళాకారుల సంక్షేమం కోసం పనిచేయడం సమస్యకు ప్రాథమిక లక్ష్యం అని ఈ క్రమంలో రాష్ట్రంలోని పలు నగరాల్లో, ఇతర రాష్ట్రాల్లో సైతం పలు ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు హస్త కళాకారులు స్వయంగా తమ ఉత్పత్తులను వినియోగదారులకు విక్రయించుకునే సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ, జాతీయ బ్యాంక్ నాబార్డు సంయుక్త ఆధ్వర్యంలో గోల్కొండ క్రాఫ్స్ అండ్ టెక్స్టైల్ మేళా ను ఏర్పాటు చేసినట్లు ఈ మేళాను 14వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మేళాలో తెలంగాణ హస్తకళలు చేనేత వస్త్రాలతో పాటు ఇతర ప్రాంతాల కళాకారులు దేశం నలుమూలల నుండి సుమారు 130 మంది హస్త కళాకారులు పాల్గొంటున్నట్లు వారి



వస్తువులను వినియోగదారులకు స్వయంగా విక్రయించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో తెలంగాణకు చెందిన పోచంపల్లి, సిద్దిపేట, మాదాపూర్ చీరలు, డ్వాక్రా కళారూపాలు, చేర్యాల్, పెయింటింగ్స్, నిర్మల్ పెయింటింగ్స్, ఇతడి కళాకృతులు లతోపాటు కాశ్మీర్ చీరలు, లక్నో భాగ, చందేరి, బనారస్ ఇతర హస్తకళలు లభ్యమవుతాయని విక్రయదారులు పాల్గొని చేనేత హస్త కళాకారులను ప్రోత్సహించాలన్నారు. తమ వంతుగా ఆర్టిజన్ ఉత్పత్తి చేసిన వస్తువులు మార్కెటింగ్ చేస్తూ వారికి అవార్డులు ఇస్తూ తెలంగాణ హ్యాండ్ క్రాఫ్ట్ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఆర్టిజన్స్ కోసం ప్రత్యేకంగా లేటెస్ట్ టెక్నికల్ ఇంపోర్ట్ చేస్తూ ట్రైనింగ్ ఇస్తున్నామని రాబోయే రోజుల్లో కొన్ని కోర్సులు పెట్టి ప్రోత్సహించే విధంగా ప్రభుత్వానికి విన్నవిస్తున్నామన్నారు. మైక్రో ఫైనాన్స్, ఎంఎస్ఎంఇ ద్వారా ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నాబార్డ్ సంస్థలు సహాయ సహకారాలు అందిస్తున్నాయని, గత ఐదు సంవత్సరాలుగా నాబార్డ్ సంస్థ తెలంగాణ హ్యాండీక్రాఫ్ట్స్ టెక్స్టైల్ కు కోస్పాన్సర్ చేస్తూ ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. మహిళా సంఘాల ఉత్పత్తులను నాబార్డ్ ప్రోత్సహిస్తుందని చెప్పారు. జి ఐ ట్యాగ్ ప్రొడక్ట్స్ గల 18 ఉత్పత్తులను నాబార్డ్ సపోర్ట్ చేస్తుందని ఎనిమిది రకాల ఉత్పత్తులకు నాబార్డ్ పూర్తిగా సపోర్ట్ అందించిందని తెలియజేశారు.



## కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్‌లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

### గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేసిన డబల్ బెడ్ రూమ్ అసోసియేషన్ సభ్యులు

కుత్బుల్లాపూర్, జనవరి 05 (వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలోగల కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణు, అడ్వైజర్ సాజిద్, అడ్వైజర్ రెహ్మాన్, క్యాషియర్ ఖయ్యూం, వైస్ చైర్మన్ నాయుడు, జనరల్ సెక్రటరీ మోహన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ షఫీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో 7 బ్లాక్లలో ఉన్న మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో మహిళలు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని చూపర్లను ఆకట్టుకునేలా తీరొక్క రంగుతో ముగ్గులు వేశారు. రంగురంగుల ముగ్గుల డిజైన్లతో ముత్యాలముగ్గు, తామరాముగ్గు, నెమళ్ళ ముగ్గు పోటీలు పడి వేశారు. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ సంక్రాంతి పండుగలో ముగ్గుల పోటీలు ఒక ముఖ్యమైన భాగం అని, ఇవి మహిళలు, యువతులు సంప్రదాయ కళను ప్రదర్శిస్తూ రంగురంగుల, సృజనాత్మక రంగోలీలను వేయడం ద్వారా పండుగ శోభను పెంచుతాయని అన్నారు. ఈ విధంగా ముగ్గులు వేయడం వలన లక్ష్మదేవి అనుగ్రహాన్ని పొందుతామని నమ్ముతారని తెలిపారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయ కళను సజీవంగా మహిళలు ఉంచుతున్నారని అన్నారు. ఇంటి ముందు అందమైన ముగ్గు వేస్తే లక్ష్మదేవి ఆకర్షితురాలై ఇంట్లోకి ప్రవేశిస్తుందని, సంపద, ఆయురారోగ్యాలు కలుగుతాయని నమ్మకం అని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన ప్రధమ విజేతకు 2000 వేలు, ద్వితీయ విజేతకు 1500, తృతీయ విజేతలకు 1000 రూపాయల నగదును అసోసియేషన్ సభ్యులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్



కుత్బుల్లాపూర్ జనవరి 5( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో ఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన దమ్మలపాటి ఆచార్య, అక్కిరెడ్డి సత్తిబాబు, బొక్క ధరణి, మిరాకుల ఝాన్సీ, ముత్యపాగ జానకి గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద మూడు లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు..

ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గుంజా శ్రీనివాస్, మోటే శ్రీనివాస్ యాదవ్, చౌడ శ్రీనివాస్, కూన రాఘవేందర్ గౌడ్, నాగిళ్ల శ్రీనివాస్, భరత్ గౌడ్ (ఓబీసీ సెల్), ఉలిపి శ్యామ్, గౌరిశెట్టి శివ ఈశ్వరరావు, మక్బూల్ బాయ్, భరత్, రామకృష్ణారెడ్డి, యాదగిరి, బాలయ్య, నరేందర్, సత్యనారాయణ, శంకర్, మరియు లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం

## మేడిపల్లి ఇన్స్పెక్టర్ ఆర్. గోవింద్ రెడ్డి

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 05 : తెలంగాణ రాష్ట్ర డిజిపి ఉత్తర్వుల మేరకు మేడిపల్లి పోలీస్ వారు ఆరోరా పిజి బోడుప్పల్ కాలేజీలో సుమారు 300 మంది విద్యార్థులతో సైబర్ నేరాల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆన్లైన్ మోసాలు, సైబర్ భద్రత మోసాలు జరిగిన వెంటనే తగిన జాగ్రత్తలు ఎలా తీసుకోవాలని అని అవగాహన కల్పించడం, ఆధార్ నెంబర్, పాన్ కార్డు, బ్యాంకు వివరాలు, పాస్వర్డ్ గోప్యంగా ఉంచడం మోసగాళ్లు నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించడం వ్యక్తిగత సమాచారం లేదా ఓటీపి లు అడిగి మోసం చేయడం, మీ బ్యాంకు ఖాతా లేదా సిమ్ బ్లాక్ అవుతుందని చెప్పి తక్షణమే కేవైసీ అప్డేట్ చేయమని మోసగాళ్లు భయపెట్టడం. నకిలీ లింకులు పంపి డేటాలను దొంగలించడం. ఇలాంటి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనుమానస్పదమైన సైబర్ కార్యకలాపాలను వెంటనే రిపోర్ట్ చేయాలని మరియు తమ కుటుంబ సభ్యులు స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలని మేడిపల్లి సిఐ.ఆర్.గోవింద రెడ్డి పిలుపునిచ్చారు.

అలాగే ఇట్టి కాలేజీ విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన ట్రాఫిక్ అవేర్నెస్ అనేది రోడ్డు భద్రత నియమాలను తెలుసుకొని వాటిని పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడాన్ని సూచిస్తుంది.అని ఇది డ్రైవర్లు, పాదచారులు



మరియు ప్రయాణికులందరికీ ఎంతో ముఖ్యమైనదని అన్నారు.

### ట్రాఫిక్ అవగాహన ముఖ్యాంశాలు:

ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు గుర్తులను తప్పకుండా పాటించాలి. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి, కారులో సీట్‌బెల్ట్ తప్పనిసరి. వేగ పరిమితులను గౌరవించాలి. మద్యం సేవించి వాహనం నడపకూడదు.

మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయరాదు.

రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ ఉపయోగించాలి.

పిల్లలు మరియు వృద్ధుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చు మరియు సురక్షత ప్రయాణాన్ని సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిసిపి నాగలక్ష్మ, ఎసిపి శివశంకర్, ఇన్స్పెక్టర్ మాధవి, మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి, మేడిపల్లి గవర్నమెంట్ స్కూల్ హెడ్మాస్టర్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, ఉప్పల్ మరియు చెంగిచెర్ల బస్ డిపో ఎంప్లాయిస్ మరియు నారపల్లి మెడికల్ డాక్టర్స్, బోడుప్పల్ ఎస్బిఐ మేనేజర్, జిహెచ్ఎంసి బోడుప్పల్ ఎంప్లాయిస్, మేడిపల్లి రెవెన్యూ సిబ్బంది, అగ్రికల్చర్ ఎంప్లాయిస్, బోడుప్పల్ ఆటో మరియు లారీ యూనియన్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.



## కాలనీల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాను: జక్కిడి రఘువీర్ రెడ్డి

ఎల్బీనగర్ జనవరి 5 (వాయిస్ టుడే) : ఎస్ ఐ డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీ వాసుల ఆహ్వానం మేరకు కాలనీలో పర్యటించి, కాలనీ వాసులను, సంక్షమ సంఘం, కాలనీ వాసులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అని జక్కిడి ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ వాసులకు పూర్తి సహకారం అందిస్తానని కమ్యూనిటీ హాల్ యందు బోర్ మోటార్ అవసరం గురించి కాలనీ వాసులు నా దృష్టికి తీసుకురాగానే జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆ సదుపాయాన్ని వెంటనే అందిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. అలాగే కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణ విషయమై ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, అట్టి నిర్మాణాన్ని చేయించే ప్రయత్నం చేస్తానని వారికీ హామీ ఇచ్చారు. నా పై చూపించిన ప్రేమ ఆప్యాయతలకు సర్వదా రుణపడి ఉంటానని, కాలనీ వారికి ఏ అవసరం ఉన్నా సరే అన్ని వేళలా అండగా ఉంటానని వారికి హామీ ఇవ్వడం జరిగింది అని వివరించారు.



## సమర్థవంతమైన సేవకు అప్రిసియేషన్ సర్టిఫైట్

### రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా మేడిపల్లి కానిస్టేబుల్ పొన్నం అరుణ్ కుమార్ కు సర్టిఫైట్ అందజేత

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 05 : మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పొన్నం అరుణ్ కుమార్, మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో సైబర్ వారియర్‌గా తన విధులను నిబద్ధతతో నిర్వర్తిస్తున్నారు.సైబర్ నేరాల నియంత్రణలో భాగంగా, మేడిపల్లి పోలీస్ స్టేషన్ సైబర్ క్రైమ్ విభాగానికి సంబంధించిన సైబర్ పిటిషన్లను వేగంగా, సమర్థవంతంగా మరియు అత్యధిక సంఖ్యలో డిస్పోజల్ చేయడంలో ఆయన విశేష కృషి చేశారు. ఈ ఉత్తమ సేవలకు గాను గుర్తింపుగా, సోమవారం రోజు గౌరవ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) కానిస్టేబుల్ పొన్నం అరుణ్ కుమార్ కి తన చేతుల మీదుగా అప్రిసియేషన్ సర్టిఫైట్‌ను ప్రదానం చేయడంతో మేడిపల్లి పోలీస్ స్టేషన్ సిఐ ఆర్. గోవింద్ రెడ్డి మరియు ఎస్.ఐ లు, కానిస్టేబుల్స్ పొన్నం అరుణ్ కుమార్ ని కొనియాడారు.



## కొంపల్లి జిహెచ్ఎంసి కమిషనర్ కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సూరారం కాలనీ వాసులు

కుత్బుల్లాపూర్ జనవరి 5( వాయిస్ టుడే): కొంపల్లి సర్కిల్ ఆఫీస్ లో జిహెచ్ఎంసి కమిషనర్ కృష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ యూసుఫ్, వెంకటస్వామి, జనుముల ప్రభాకర్ ముదిరాజ్, కావలి రవి, తదితరులు పాల్గొన్నారు.




## పిల్లల ఆనందమే కొత్త ఏడాదికి ఆహ్వానం

కుత్బుల్లాపూర్ జనవరి 5(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఫస్ట్ ఎవెన్యూ కాలనీలో ఉన్న స్కోలా కిడ్జ్ ఉ ది డిజిటల్ ప్లే స్కూల్లో నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో ఘనంగా ఆహ్వానించి స్కూల్ డైరెక్టర్లు చక్రి,నాగదీప్ గౌడ్ మరియు కృష్ణ తేజ ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థి ఫోటోతో ప్రత్యేకంగా రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి, తల్లిదండ్రుల సమక్షంలో ప్రతి చిన్నారికి అందజేసి విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో నార్లకంటి దుర్గయ్య, పెద్దింటి సాయిలు, శ్రీనివాస్ ముదిరాజ్, శ్రావణ్ కుమార్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం 6 జనవరి 2026



## రాష్ట్ర జాతీయ పౌర సరఫరాల పతాక దుకాణాన్ని ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జనవరి 5( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 294 డివిజన్ బహదురుపల్లి పరిధిలోని పోచంపల్లి డబుల్ రూమ్ ప్రాంతంలో శ్రీహరి ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర జాతీయ పౌర సరఫరాల పతాక దుకాణాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి అర్హ కుటుంబానికి ఆహార భద్రత కార్డు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజా సంక్షమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్ పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాము గౌడ్, మైసిగారి శ్రీనివాస్ , కావలి గణేష్, యువజన సీనియర్ నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, అకుల ప్రేమ్ కుమార్, సదానందం మరియు డబల్ బెడ్ రూమ్ వాసులు పాల్గొన్నారు.



## శ్రీ మల్లికార్జున స్వామి యాదవ కురుమ సంఘం

### బీరప్ప స్వామి ఆలయ రిజిస్ట్రేషన్ లెటర్ ప్యాడ్ విడుదల

కుత్బుల్లాపూర్, 5జనవరి ( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం లోని దేవేందర్ నగర్ శ్రీ మల్లికార్జున స్వామి యాదవ కురుమ సంఘం వారు బీరప్ప స్వామి ఆలయ రిజిస్ట్రేషన్ మరియు లెటర్ ప్యాడ్ని కుత్బుల్లాపూర్ మండల్ కురుమ సంఘం అధ్యక్షులు మరియు షాపూర్ నగర్ మాజీ కార్పొరేటర్ బట్ట బాలకృష్ణ కురుమ వారి నివాసంలో వారిని కలిసి శాలువాతో సత్కరించి వారి చేతుల మీదుగా ఈ లెటర్ ప్యాడ్ ని విడుదల చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో నాచారం ప్రతాప్ కురుమ, గాజులరామారం పిఏసిఎస్ డైరెక్టర్ పురుష శ్రీనివాస్ యాదవ్ మరియు అధ్యక్షులు కదులూరి కుమార్ క్యాషియర్ గా మేకల శివకుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింధూల్ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ సురబోయిన లింగమయ్య, నాగేష్ జ్ఞానేశ్వర్ డోగురు నాగేష్ రవి మరియు వారి సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## పోచారం మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని పోచారం గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు కోడూరి బిక్షపతి, తలారి బిక్షపతి,రాజు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇంద్రేశం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా పాత్రికేయులు రఘునాయక్ సోమవారం జిల్లా కలెక్టర్కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని పి,ఎన్,ఆర్ (మైత్రి) కాలనీలో గత కొన్ని నెలలుగా అనుమతులు లేకుండా పదుల సంఖ్యలో భారీ భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే పలు పత్రికల్లో వార్తలు వచ్చినప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లినట్లు తెలిపారు. బిల్డర్లతో ఇంద్రేశం మున్సిపల్ అధికారులు కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నారని ఫిర్యాదులో స్పష్టం చేశారు. అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను వెంటనే గుర్తించి తొలగించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ను కోరినట్లు తెలిపారు.



# లక్ష్యం కోసం లక్ష సైన్యం...

### బీఆర్ఎస్ కన్నా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అధ్వాన్నంగా మారింది...

### రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్...

సికింద్రాబాద్, జనవరి 05 (వాయిస్ టుడే ప్రతినిధి): రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలతో పాటు రాష్ట్రంలో జరిగే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తమ పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని తెలంగాణ స్టేట్ రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ చెప్పారు. నిరుద్యోగులకు కార్పొరేట్ ఉద్యోగాలు, రైతులు, తదితర సమస్యల పరిష్కారానికి తమ పార్టీ తరపున లక్షమంది యువతతో ఒక సైన్యాన్ని తయారుచేస్తామని ఆయన అన్నారు. ఈ మేరకు సోమవారం కవాడిగూడ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. లక్ష్యం కోసం లక్ష సైన్యం అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, ఇందుకు గాను లక్ష మంది యువతను నియమించి, రిటైర్డ్ ఆర్మీ అధికారుల ద్వారా శిక్షణ ఇప్పిస్తామన్నారు. శిక్షణలో శారీరక దృఢత్వం, మానసిక బలం, క్రమశిక్షణ, సమాజంలో , జీవితంలో ఎదురయ్యే సంక్షబాలను ఎదుర్కొనే విధానాలను నేర్పిస్తామన్నారు. రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జాబ్ మేళాలు, స్కిల్ మేళాలు, లోన్ మేళాలు నిర్వహిం చడంలో ముందుంటుందన్నారు. ఈ మేరకు వచ్చే రెండేళ్ళలో ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణ, స్వంత పరి శ్రమల స్థాపించుకునేందుకు రుణ సదుపాయాలు కల్పిస్తామని వివరించారు. ఇప్పటికే తాము జాబ్ మేళాలను నిర్వహించి, వేలాది మంది యువతకు ప్రముఖ కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పించా మన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ కన్నా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అధ్వాన్నంగా మారిందన్నారు. గతంలో ఒక కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుందని, ఇప్పుడు కనీసం ఐదుగురు కాంగ్రెస్ నాయకులు బహిరం గంగా దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రస్తుతం అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ ను ఆసహ్యహించు కుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ ఖాళీని బీజేపీ వినియోగించుకోలేక పోయిందన్నారు. ఆ ఖాళీని స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి రాష్ట్రీయ లోక్ దళ్ పూరిస్తుందన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పలు గ్రామాల్లో తమ పార్టీ సర్పంచ్ లు గెలిచారని, రాబోవు ఎంపీటీసీ, జడ్పీటీసీ , మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తాము పోటీ చేస్తామన్నారు. ఇటీవల నూతనంగా టీఆర్ఎల్డీ పొలిట్ బ్యూరో చైర్మన్ వీవీ సత్యనారాయణ, తెలంగాణ యూత్ వింగ్ అధ్యక్షుడిగా రాజ్ కుమార్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ గా కృష్ణ విక్రమ్ లను నియమించినట్లు కపిలవాయి దిలీప్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కొత్తగా నియమి తులైన పదాధికారులతో పాటు వైస్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, గిరి కుండే, విశాల్, అధికార ప్రతినిధి బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులందరికి అక్రిడియేషన్ కార్డులు, ఆరోగ్య భీమా పథకాలు వర్తింపజేయాలి

### తెలంగాణ జర్నలిస్టుల సంఘాల జేఏసీ (JAC) కో కన్వీనర్ సత్యంగౌడ్



సికింద్రాబాద్, జనవరి 05 (వాయిస్ టుడే ప్రతినిధి): జర్నలిస్ట్ ల అందరికి సమానంగా అక్రిడిషన్ కార్డులు,ఆరోగ్య భీమా పథకాలు అమలు చేయాలని తెలంగాణ జర్నలిస్టుల సంఘాల జేఏసీ (జీూజ) కో కన్వీనర్ సత్యంగౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అటు ప్రభుత్వాలకు ఇటు ప్రజలకు వారధిగావుంటూ జీతాలులేని సేవలు చేస్తున్న గుర్తింపే లేదని, ప్రభుత్వం నుండి ఏ పథకాలు లేకపోగా ఇచ్చే అక్రిడిషన్ కార్డులు కూడా రెండు సంవత్సరాలుగా జాప్యం చేయడం,తేదీలు వేసుకుంటూ పోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఆ నాడు తెలంగాణ సాధన ఉద్యమంలో జర్నలిస్ట్ ల పాత్ర మరువలేనిదని,ఒకవిదంగా జర్నలిస్ట్ ల ప్రోత్సహాశీతోనే తెలంగాణ ఉద్యమం తారాస్థాయికి చేరి, తెలంగాణ సాదించగలిగామని గుర్తు చేశారు.తెలంగాణ సాగించుకొని ఇన్ని సంవత్సరాలయిన గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదేకోవలో ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా జర్నలిస్ట్ లను పూర్తిగా విస్మరించిదని ఆరోపించారు.ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షమశీ కోసం కృషి చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ సంఘాల కో కన్వీనర్ సత్యం గౌడ్ డిమాండ్ చేశారు.

## కుటుంబ కలహాలతో భార్యాభర్తల ఆత్మహత్య



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐలాపూర్ తాండాలో కుటుంబ కలహాలతో కర్నూలు జిల్లా వీరవెల్లి గ్రామానికి చెందిన భర్త లాల్ శేఖర్ (32) భార్య అనుష ఆత్మహత్య. భర్తతో గొడవపడి పుట్టింటి వాళ్ళింటికి వెళ్లిన అనూష అక్కడే ఫ్యాన్కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న భర్త లాల్ కుమార్ భార్య శవాన్ని చూసి తనకు ఏమైనా జరుగుతుందేమో అని భయాందోళనకు గురై ఇంటికి వచ్చి తను కూడా ఆత్మహత్యకు పాల్పడి చనిపోయాడు. ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న అమీన్ పూర్ పోలీసులు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.



బాగ్ అంబర్పేట్ బుజ్జగల్లి హనుమాన్ దేవాలయంలో శంకుస్థాపన హెూమ కార్యక్రమం, స్తంభ నిర్మాణం ( పిల్లర్లు ) పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బస్తీవాసులు, అంబర్పేట్ దేవస్థానం సేవ సమితి సభ్య లు తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎస్.బి బ్యాంకు నూతన శాఖను ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్




కంటోన్మెంట్, జనవరి 05 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ ఈస్ట్ మారేడ్ పల్లి లో సి.ఎస్.బి బ్యాంకు నూతన శాఖను బ్యాంకు యాజమాన్యం ఏర్పాటు చేసింది. బ్యాంకు యాజమాన్యం ఆహ్వానం మేరకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం ముఖ్య అతిథిగా హాజరై నూతన శాఖను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభోత్సవం చేసి యాజమాన్యానికి, బ్యాంకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపి, కస్టమర్లకు నాణ్యమైన సేవలతో పాటు, తోడ్పాటు అందించి కస్టమర్ల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు జోనల్ హెడ్ రవి, క్లస్టర్ హెడ్ శ్రీనివాస్, మేనేజర్లు జ్యోత్స్న, శ్యామ్ సుందర్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే తలసానికి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకుడు జ్ఞాని



సికింద్రాబాద్, జనవరి 05 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆదివారం మారేడుపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అసెంబ్లీ లో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా నియమితులైన సందర్భంగా, 2026 నూతన సంవత్సర శు భాకాంక్షలు శాలువాతో మాజీమంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ని సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.




## గ్రామ పంచాయతీల్లో పని చేసే పారిశుద్ధ కార్మికులను పర్మినెంట్ చేయాలి

### తెలంగాణ కార్మిక సమైక్య వ్యవస్థాపక అధ్యక్షులు కాలకోటి రామన్న

సికింద్రాబాద్, జనవరి 05 (వాయిస్ టుడే ప్రతినిధి): జిహెచ్ఎంసి మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులను పర్మినెంట్ చేయాలని తెలంగాణ కార్మిక సమైక్య వ్యవస్థాపక అధ్యక్షులు కాలకోటి రామన్న అన్నారు. ఈ మేరకు సోమవారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవస్థాపక అధ్యక్షులు కాలకోటి రామన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల యాదగిరి, హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ కార్మిక సమైక్య గత 30 సంవత్సరాలుగా కార్మికుల పరిరక్షణ కొరకు నిరంతరం వారి హక్కుల సాధన కొరకు అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. కార్మికులకు న్యాయం జరిగే విధంగా భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని తెలిపారు. జిహెచ్ఎంసి మున్సిపాలిటీ గ్రామపంచాయతీలలో పనిచేసే పారిశుద్ధ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఇండ్లు లేని కార్మికులకు ఇండ్ల స్థలాలతో పటు ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. పోడు భూములు పంచరాయి భూముల కు వెంటనే పట్టాలు ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యాన్ని ప్రజలకు కార్మికులకు ఉచితంగా ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో మేనిఫెస్టోలో పెట్టిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. భూమిలేని పేదవారికి మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్న. తెలంగాణ రాష్ట్రంలో బీసీ 42 శాతం రాజకీయ రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వశపాక నరసింహ, యాతాకుల ఈశ్వర్, వెంకట సాయిలు, వెంకన్న, రాజు, శేఖర్ సోమయ్య ,యాదగిరి, వెంకన్న, ఏసు ,సన్నీ తదితరులు పాల్గొన్నారు.




## మూగ జీవాన్ని కాపాడిన ట్రాఫిక్ పోలీసులు, అభినందించిన అధికారులు

సికింద్రాబాద్, జనవరి 05 (వాయిస్ టుడే ప్రతినిధి): ట్రాఫిక్ క్రమశిక్షణ అనేది రోడ్డు భద్రతకే పరిమితం కాదు, రోడ్లపై ఉన్న ప్రతి జీవాన్ని, మాటలేని పక్షలను కూడా కాపాడడము బాధ్యత అని బేగంపేట్ ట్రాఫిక్ పోలీసులు తమ కర్తవ్యాన్ని నిరూపించారు. బోవెన్పల్లి ఎక్స్ రోడ్స్ వద్ద ఉన్న ఒక ప్రకటన హోర్డింగ్పై మాంజా (గాలిపటం దారం) లో చిక్కుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక పావురాన్ని రక్షంచినందుకు బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్కు చెందిన హెూం గార్డ్ ఎస్. గోపాల్ (HG 3017) తో పాటు హెూం గార్డ్ మి.డి. అఫ్సర్ (HG 7281)లను సన్మానించారు. ఈ సంఘటన సమయంలో, హెూంగార్డ్ ఎస్. గోపాల్, హోర్డింగ్పైకి ఎక్కి పక్షని సురక్షతంగా విడిపించగా, హెూం గార్డ్ ఎం.డి. అఫ్సర్ కింద నుండి అవసరమైన సహకారం అందించారు. వారు సకాలంలో స్పందించడం మానవతల దృక్పథంతో స్పందించడం వల్ల పక్ష ప్రాణం కాపాడబడడమే కాకుండా, ఆ ప్రాంతంలో ట్రాఫిక్కు ఎటువంటి అంతరాయం లేకుండా విధిని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ప్రశంసనీయమైన మానవీయ సేవలను గుర్తించి, ఏసీపీ, ట్రాఫిక్ఉ×, నార్త్ జోన్ జి. శంకర్ రాజు తో పాటు జనకి రాములు, అదనపు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ పీఎస్ బేగంపేట్ ఏసీపీ కార్యాలయంలో హెూం గార్డులను సత్కరించారు. ఇలాంటి సేవలను ప్రోత్సహించేందుకు, సంబంధిత హెూం గార్డుల పేర్లను రివార్డ్ రోల్ కోసం ఉన్నతాధికారులకు నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు సమర్పించనున్నారు. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ ట్రాఫిక్ ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర మహిళా సభ కళాశాలలో స్వచ్ఛభారత్





సికింద్రాబాద్ జనవరి 05 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆంధ్ర మహిళా సభ అకాడమీ కళాశాలలో విద్యార్థినులు ఉపాధ్యాయులు కళాశాల ప్రాంగణ పరిశు భ్రతకై స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. క్యాంపస్ లో గల ఆర్ట్స్ అండ్ సైన్స్, బిఎడ్, ఇంటర్మీడియట్ వంటి 9 విభాగాల నుంచి విద్యార్థినిలు, ఒక్కొక్క విభాగం నుండి 25 మంది విద్యార్థినులు, ఉపాధ్యాయురాలు స్వచ్ఛందంగా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమం నెలలో ఒకరోజు ప్రతినెల కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ డా. ఇ. రమాప్రభ, సెక్రటరీ టి భవాని, చంద్రబాల, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ కరుణ, ఇన్ఫర్మాటిక్స్ వేణుప్రియ, ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీవాణి, విద్యార్థినిలు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య లక్ష్మ భోజనాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ సలీమా ఖాసీం

ముదిగొండ మండలం జనవరి 5 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మపురం అంగన్వాడీ కేంద్రంలో ఏఎల్ఎంసి కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్స్ అందించే ఆరోగ్య లక్ష్మ భోజనాన్ని ప్రతీ గర్భిణీ, బాలింత తల్లులు అందరూ సద్వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ సలీమా ఖాసీం,ఐసిడిఎస్ సూపర్వైజర్ గోపమ్మ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్స్ అందించే ఆరోగ్య లక్ష్మ భోజనాన్ని ప్రతీ గర్భిణీ, బాలింత తల్లులు అందరూ సద్వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే 7 నెలల నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు బాలామృతం అందించడం జరుగుతుందన్నారు.3 సం నుండి 6 సం వరకు పిల్లలకు అంగన్వాడీ సెంటర్స్ ద్వారా ఆహారం, గుడ్లు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు అనంతరం గర్భిణీ,బాలింతలకు,పిల్లల తల్లులకు పలు సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్,ఉప సర్పంచ్ పెద్దపొంగు రమాదేవి,వార్డు మెంబర్లు కామిశెట్టి సతీష్ నాయుడు,ప్రైమరీ పాఠశాల హెడ్ మాస్టర్ కిషన్,అంగన్వాడీ టీచర్స్, పాఠశాల చైర్మన్ మళ్ళ లక్ష్మ,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు






ముదిగొండ, జనవరి 5 వాయిస్ టుడే : ప్రభుత్వ జూనియర్ కళాశాల ముదిగొండలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన, జాతీయ సేవా సమితి (ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో పోలీస్ శాఖ వారిచే విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముదిగొండ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని , పలు సూచనలు సలహాలు చేయడం జరిగింది. విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైన మెసేజ్లకు,వాట్సప్ లకు, ఫేస్బుక్లకు , స్పందించకూడదు అని తెలియజేశారు వీటికి స్పందించినట్లయితే మీ బ్యాంకు ఎకౌంటు ఖాతాలు ఖాళీ అవుతాయని, సైబర్ నేరగాళ్లు మిమ్మల్ని మోసం చేసినట్లయితే వెంటనే స్పందించి పోలీస్ వారికి గంట లోపు కంప్లైంట్ చేసినట్లయితే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంటర్మీడియట్ కౌమార దశలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండి, ఇష్టంతో చదువుకొని గొప్ప స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మోదుగు వెంకటేశ్వర్లు, స్టూడెంట్ కౌన్సిలర్లు ఆమోస్, ఉష, లెక్చరర్లు శ్రీనివాస్, శంకర్, రమణ సతీష్ రెడ్డి, దుర్గ, శ్రీవాణి బోధన ఇతర సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలోని గాంధీ చౌక్,,భూపతిపూర్,మూట పెల్లి,ఇటిక్యాల్,లింగాపూర్,కొత్తపేట్, బోర్నపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ నాయకులు జగిత్యాల జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి ఇంటి వద్ద కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,పట్టణ మహిళా అధ్యక్షురాలు మమత,యూత్ మండల,పట్టణ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, బత్తిని నాగరాజు,నాయకులు నాయకులు కొయ్యడి మహిపాల్, బాపురపు నర్సయ్య,ఎద్దండి దివాకర్, షాకీర్, మున్ను, కడకుంట్ల నరేష్,బత్తిని భూమయ్య, కొమ్ముల ఆది రెడ్డి,తలారి రాజేష్, మంద రమేష్,కొత్తపెల్లి గోపాల్, చింతలపల్లి గంగారెడ్డి,మాలోతు ప్రసాద్, అశోక్, రాజారెడ్డి, మోబిన్,మసూద్,షంషీర్, రాకేష్,శివ,రాజీవ్,బోదాసు జలపతి,బొంగోని భూమాగౌడ్, ఆనందం కటకం సాయి, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో42 శాతం రిజర్వేషన్లు కల్పించని ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల్లోనైన రిజర్వేషన్లు కల్పించి తీరాలని విజ్ఞప్తి!

**పంచాయతీల్లో రిజర్వేషన్లు కల్పించనప్పటికి జిల్లాలో4615 శాతం,రాష్ట్రంలో 39.5 శాతం సర్పంచులు గెలిసి సత్తా చాటారు!**

**మున్సిపల్లో సైతం 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుంటే,బీసీలు కషితో పంచాయతీ ల కంటే రెట్టింపు సీట్ల ను మున్సిపల్లో గెలిసి తీర్తారు!**

**బీసీల కిచ్చిన హామీలను రాజ్యాంగ బద్ధంగా,చట్టబద్ధంగా,సంపూర్ణంగా నెరవేర్చి మున్సిపల్ ఎన్నికలు జరపాలని విజ్ఞప్తి!**

**బీసీ మంత్రి త్వరలో బీసీ నేతలతో,బీసీ సమస్యల పరిష్కారంకై భేటీ ప్రకటనను స్వాగతిస్తున్నాం!బీసీ మంత్రి, పీ.సీ.సీ అధ్యక్షులు రిజర్వేషన్ల అమలుకై కృషి చేయాలి!!**

**కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుబీబీసీ సాధికారిత సంఘం**

**పొలాస నరేందర్ ఇంచార్జీబీబీసీ సాధికా రిత సంఘంబీఉత్తర తెలంగాణ జిల్లాలు**



రాజన్న సిరిసిల్ల జిల్లా, (వాయిస్ టుడే న్యూస్) జనవరి 05: ప్రభుత్వం పాత రిజర్వేషన్ల తోనే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించుటకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లుగా,ఈ నెలలోనే ఎన్నికల షెడ్యూల్, ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు దిన పత్రికల ద్వార తెలుస్తుందని కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం, పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జి గార్లు ఈ రోజు ఉదయం బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో జరిగిన బీసీ ముఖ్య నేతల సమావేశంలో అన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా గతం లో మాదిరిగా నైన 23శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండ, కేవలం17 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పించినప్పటికీ,బీసీల్లో వచ్చిన రాజకీయ చైతన్యం,ఐక్యతతో రాజన్న సిరిసిల్లా జిల్లాలో 46.15 శాతం,రాష్ట్రంలో 39.5 శాతం సర్పంచ్ స్థానాలను గెలుచుకుని బీసీలు సత్తా చాటారని కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు అన్నారు.పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వే షన్లు కల్పించకుండ ఎన్నికలు నిర్వహిం చినట్లుగా,మున్సిపల్ ఎన్నికల్లో కూడ 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండ ఎన్నికలు నిర్వహించుటకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల ను విరమించు కోవాలని, బీసీలకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా,చట్టబద్ధంగా,రాజ్యాంగ బద్దంగా, శాస్త్రీయంగా అమలు చేసిన పిదపనే మున్సిపల్ ఎన్నికలు నిర్వహిం చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు కోరారు.బీసీల సమస్యల పరిష్కారం కోసం త్వరలో బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ బీసీ సంఘాల నేతల తో సమావేశాన్ని నిర్వహిస్తామని చేసిన ప్రకటనను బీసీ సాధికారిత సంఘం స్వాగతిస్తుందని,బీసీ సమస్యల పరిష్కా రంలో మరింత జాప్యం కాకుండా చూడా లని,చట్టబద్ధమైన 42 శాతం రిజర్వే షన్లతోనే మున్సిపల్ ఎన్నికలు జరపా లని,అందుకు బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,పి.సి.సి.అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు బీసీల పక్షన నిలబడి కృషి చేయాలని కొండ దేవయ్య, పొలాస నరేందర్ కోరారు. సమావేశంలో జిల్లా బీసీ సాధికారిత సంఘం నేతలు కందుకూరి రామాగౌడ్, కత్రోజు ప్రభాకర్, ఎట్టెం సాయికృష్ణ, నేరెళ్ళ అనిల్, గోగికారి రాజు,గోగికారి లక్ష్మణ్ రాజు, దుంపట పెల్లి రాజేశం,కుంభం రవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ క్యాంటీన్స్ వల్ల మహిళల గౌరవం పెరిగిగింది



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : తెలంగాణ రాష్ట్రంలో మహిళ క్యాంటీన్స్ వల్ల మహిళలు అభివృద్ధితో పాటు గౌరవం పెరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సోమవారం రోజు అసెంబ్లీలో మాట్లాడారు.

తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో భక్తులు ఎక్కువ వస్తుంటారు కావున మహిళా క్యాంటీన్లను యాదగిరిగుట్టలో ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్కని కోరడం జరిగింది. దీని ద్వారా యాదగిరిగుట్ట పరిసర ప్రాంత మహిళలు ఆర్థిక అభివృద్ధి జరుగుతుంది కావున ప్రభుత్వం తరపున మహిళా క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని కోరారు. మన ప్రజా ప్రభుత్వం వచ్చాక మహిళకు పెద్దపీట వేయడం వల్ల సర్పంచ్ ఎన్నికల్లో 70% శాతం మెజార్టీ రావడం జరిగిందన్నారు..ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం,మహిళలకు పెట్రోల్ బంకులకు ఓనర్లను చేయడం, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇవ్వడం వల్ల మహిళలకు ఆత్మ గౌరవం పెరిగిందన్నారు. గత 10ఏళ్ల పాలనకు ఈ రెండు సంవత్సరాల పాలనలో మహిళలు కాంగ్రెస్ అంటే మా కుటుంబం అనే ఆలోచనతో మద్దత్తు ఇవ్వటం జరిగిందన్నారు.గత ప్రభుత్వం విస్మరించిన వడ్డీలేని ఋణలు,ఇప్పటికి మన ప్రభుత్వం మూడు దఫాలుగా ఇవ్వడం జరిగిందని.దీని ద్వారా మహిళలు ఆర్థిక బలోపేతం అవుతారన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ చీరలు మహిళ సంఘాలకే వస్తాయనే ఆలోచనలో ఉన్నారని 18 సంవత్సరాలు నీండి,90 సంవత్సరాల వృద్ధ మహిళలకు కూడా చీరలు ఇవ్వాలని కోరారు .గత ప్రభుత్వం 60 రూపాయల చీరలు పంచి మహిళల ఆత్మగౌరవం దెబ్బతీసారని,మన ప్రభుత్వం నేతన్నలతో నెచిన ఈ విలువైన చీరను అర్హులైన మహిళలందరికీ ఇవ్వాలని కోరారు. తల్లి గారి ఇంటి నుండి మాఅన్న రేవంతన్న పంపిస్తున్న చీర కట్టుకోవాలని మహిళలు సంతోషిస్తున్నట్లు తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగులను అదుపులోకి తీసుకున్న పోలీసులు




రాజన్న సిరిసిల్ల జిల్లాబీ జనవరి 05: రిటైర్డ్ ఉద్యోగస్తుల బకాయిల సాధన కొరకు ఛలో అసెంబ్లీ కార్యక్రమాని కి వెళ్లకుండా ఆదివారం రాత్రి ముందస్తు గా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మల్లారపు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి ధ్యావనపల్లి పరమేష్, కార్యదర్శి మద్దికుంట లక్ష్మణ్ ని నిన్న రాత్రి ముందస్తుగా అదుపులో నికి తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మల్లారపు పురుషోత్తం మాట్లాడుతూ.. రాష్ట్రంలో గడిచిన 22 నెలల్లో సుమారు 20,500 మంది పదవీ విరమణ పొంది నప్పటికినీ చాలా మంది కి ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలు రాలేదని ప్రభుత్వ దృష్టి తీసుక్లడానికి ఇంతవరకు మేము నిరసనలు ధర్నాలు, నిరాహార దీక్ష కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని చివరికి ఈరోజు రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ కార్యక్రమం ఏర్పాటు చేశారని తెలిపారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రభుత్వాన్ని ఇట్టి విషయం ప్రస్తావించిన కూడా ప్రభుత్వం బకాయిల విషయంలో దాట వేసే వైఖరి అవలంభిస్తుందని తెలిపారు. కావున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గౌరవ డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మాత్యులు వెంటనే స్పందించి రిటైర్డ్ ఉద్యోగస్తుల కు ప్రత్యేకంగా బకాయిలు ఏక మొత్తంలో చెల్లించాలని ప్రభుత్వా న్ని మనవి చేస్తున్నామని తెలిపారు.



## వేములవాడలో ప్రారంభమైన శివ దీక్షలు

రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి 05 : తెలంగాణ లోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన భీమేశ్వర ఆలయం లో శివ దీక్ష లు ప్రారంభమయ్యాయి. శివ స్వాముల ఓం నమశ్శివాయ నామస్మరణ తో ఆలయం మార్మోగింది. ఆలయం లోని అభిషేక మండపం లో ఆలయ అర్చకులు అధ్వర్యం లో దాదాపు 200 మంది శివ భక్తులు శివుడి మాలధారణ ధరించారు. నుదుటన, విభూతి కుంకుమ ధరించిన శివ స్వాముల కు అర్చకులు రుద్రాక్ష శివమాల ధారణ వేశారు. ప్రతి యేట శివ రాత్రి ముందు శివుడి మల ధారణ చేసి, శివరాత్రి నాడు లింగొద్భవ సమయంలో మాల విరమణ చేస్తారు. అయితే దాదాపు 32 సంవత్సరాల నుండి వేములవాడ రాజన్న క్షేత్రంలో ప్రతియేటా శివుడి మాల వేసుకోవడం అనవాయితీగా వస్తుంది. మానవుడు భగవత్ దీక్ష కలిగియుంటే అరిష్టాలు తొలిగి, సిరి సంపదలు, సుఖ సంతోషా లు కల్గుతాయని భక్తుల విశ్వాసం. దీక్షల్లో అత్యుత్తమైనది శివ దీక్ష, లయకారుడైనా శివుడిని రూపం ధరిస్తే మోక్షం కల్గుతుందని భక్తుల నమ్మకం. అందుకే శుభ కరుడైన మహ శివుడి ని భక్తులు కొలుస్తారు.

## మెడికల్ అసోసియేషన్ యూనియన్ కార్యవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ



మిర్యాలగూడ జనవరి 5 ( వాయిస్ టుడే ): మిర్యాలగూడ మెడికల్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షనిగా కొంపెల్లి గోవర్ధన్, ఉపాధ్యక్షులుగా చిదిరాన శ్రీనివాస్, జనరల్ సెక్రటరి గా శ్రీధర్, ట్రేజరరి గా నల్లమెట్ల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరి గా ఎండి.రషీద్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్బంగా వారు బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మెడికల్ అసోసియేషన్ యూనియన్ నాయకులను సిద్ధార్థ శాలువాతో ఘనంగా సన్మానించి , శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం మాట్లాడుతూ యూనియన్ తరపున మిర్యాలగూడ లో ఎటువంటి సమస్యలు మీ దృష్టికి వచ్చిన సున్నితంగా పరిష్కరించి మెడికల్ యాజమాన్యాలు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమములో ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి,అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.షోయబ్, కుటాల రాంబాబు, దెండే నరసింహ తదితరులు ఉన్నారు.

# అమ్మకపేటలో వీరయోధుల విగ్రహాలకు ఒకే ప్రదేశం ప్రజల డిమాండ్‌ను గౌరవించాలి



ఇబ్రహీంపట్నం (వాయిస్ టుడే న్యూస్) జనవరి 5 : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం అమ్మకపేట గ్రామానికి చెందిన వీరయోధుల త్యాగాలను చరిత్రలో నిలిపే విధంగా,గ్రామ పరిధిలో ఒకే ప్రదేశంలో వీరయోధుల విగ్రహాలను ఏర్పాటు చేయాలనే డిమాండ్ గ్రామ ప్రజల నుండి బలంగా వినిపిస్తోంది. ఈ మేరకు అమ్మకపేట గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి గారికి, గ్రామపంచాయతీ సభ్యులకు గ్రామానికి చెందిన క్రాంతికుమార్ పులి వినతిపత్రం సమర్పించారు. వీరయోధుల త్యాగాలను విస్మరించడం గ్రామ చరిత్రకు అవమానమని,వారిని గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. వీరయోధుల విగ్రహాల ఏర్పాటు రాజకీయ లాభాల కోసం కాదని, పూర్తిగా ప్రజా ప్రయోజనార్థమేనని తెలిపారు. యువతలో దేశభక్తి, త్యాగస్ఫూర్తి పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. అందుకే గ్రామపంచాయతీ పరిధిలో అనుకూలమైన భూమి స్థలాన్ని వెంటనే కేటాయించి, అవసరమైన అన్ని అనుమతులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలు, చట్టపరమైన మార్గదర్శకాలను పూర్తిగా పాటిస్తామని హామీ ఇస్తూ, ఈ అంశంపై ఆలస్యం చేస్తే గ్రామ ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. గ్రామ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ గ్రామపంచాయతీ సానుకూల నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.

# ఉద్యమ ఉపాధ్యాయ వృత్తి నుండి ఉద్యమ పార్టీలోకి దైద సత్యం చేరిక

## ఎం ఆర్ పి ఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు, దైద సత్యం మాదిగ



మిర్యాలగూడ జనవరి 5 (వాయిస్ టుడే): ఎం ఆర్ పి ఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ నాయకులు , రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు దైద సత్యం తన అనుచరగణం 500 మందితో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ గారి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. 34 ,35 వ వార్డుల ఇంచార్జ్ లు కోల రామస్వామి, దైద వెంకటేష్, సుబ్బా రావు ల అధ్వర్యంలో చేరిన వారికి మిర్యాలగూడ పట్టణ బి ఆర్ ఎస్ నేతలతో కలిసి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రెండున్నర కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర పరిపాలన అగమ్యగోచరంగా తయారైందని అన్నారు. ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ నిత్యం అబద్దాలు చెప్పుకుంటూ తిరుగుతూ మిర్యాలగూడ అధికార పార్టీ వాళ్ళకు ఇచ్చిన హామీలు ఏమైనాయని ప్రజలు ఎక్కడిక్కడ తిరగబడే పరిస్థితి వచ్చిందని, రానున్న మున్సిపల్ ఎన్నికలలో ఓటు రూపంలో బుద్ధి చెప్తామని తెలియజేశారు.ప్రజలు రోడ్డు ప్రమాదాలలో పదుల సంఖ్యలో ప్రతి సంవత్సరం మరణిస్తున్నారని మొసలి కన్నీరు కారుస్తూ ఫ్లై ఓవర్ వంతెనలు కడుతామని శంకుస్థాపనలు చేసి నేటికి సంవత్సరం దాటిందని వాటి పరిస్థితి ఇంత వరకు అతి గతి లేదని వాపోయారు. అలాగే వారు గెలిచినా దగ్గరి నుంచి మిర్యాలగూడ లో తట్టెడు మట్టి అయిన పోశారా అని ప్రశ్నిస్తూ, దానికి వారే ఆత్మవిమర్శ చేసుకోవాలని కోరారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హయంలో కేవలం మున్సిపాలిటికే 76 కోట్లు టెండర్ అయ్యి పనులు చేయడానికి సిద్ధంగా ఉన్న ఎక్కడ మనకు మంచిపేరు వస్తుందని ఆ పనులన్నీ రద్దు చేయించడం జరిగిందని తెలిపారు.ఇకనైనా మిర్యాలగూడ అభివృద్ధి కోసం పనిచేయక పోతే మున్సిపాలిటి ఎన్నికల్లోనే వారి పనితనం ఏందో తేలిపోతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమములో ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, లింగంపల్లి చీరంజీవి, మొండికత్తి లింగన్న, నల్లగంతుల నాగభూషణం, పార్టీ లో చేరిన వారిలో దోనేటి సైదులు, భాస్కర్ షేక్ గౌస్, నందిపాటి నరేష్,దైద శ్రీకాంత్,దైద సంపత్,బొంగరాల నాగయ్య,దైద వెంకటేష్, దైద రవి కిషోర్,దైద శరత్ కుమార్ ఉబ్బపల్లి శంకర్ ,దైద విజయకుమారి, బలుగూరి తిరుపతమ్మ, రేవూరి జ్యోతి,దైద సరోజ తదితరులు ఉన్నారు.



# ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా యాస సందీప్‌బీతంగళ్ళపెల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ జనవరి 05 : రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల ఉప సర్పంచ్ల ఫోరం కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కమిటీ తంగళ్ళపల్లి సర్పంచ్ మోర లక్ష్మరాజం, మండపల్లి సర్పంచ్ గాధగోని సాగర్ గౌడ్, ఆధ్వర్యం లో నిర్వహించగా తంగళ్ళపల్లి మండలానికి సంబంధించిన ఉపసర్పంచ్లు 14 మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు గా ఉంటూ, నలుగురు బిజెపి ఉపసర్పంచ్లు తటస్థం గా ఉండడం వల్ల ఎవరి కి పూర్తిస్థాయి లో లేనందున కొంత మంది టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు పేరు ప్రతిష్టల కోసం ప్రాకులాడుతూ భయ బ్రాంతుల గురి చేస్తూ ప్రస్తుత ఉపసర్పంచ్ ఫోన్లు గుంజు కుని బెదిరిస్తున్న క్రమంలో తర్జన భజన ను అనంతరం అధికారికంగా ఈ రోజు యాస సందీప్ కుమార్ ని అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా గుడిసెల అనిల్ లింగం పల్లి, ప్రదీప్, ప్రధాన కార్య దర్శిగా పుట్ట భాను, కార్యదర్శిగా బుర్రక రాజేశం, కోశాధికారిగా సిరిసిల్ల, సురేష్ సాంస్కృ తిక కార్యదర్శిగా,కొండ శ్రీకాంత్,కార్యవర్గ సభ్యులు గా కంకణాల నాగరాజు వేల్పు ల సిరిసిల్ల వంశీ, భయం తిరుపతి, పరి శ్రమ చీమల ని నిర్ణయించడం జరిగింది. అనంతరం ఉపసర్పంచ్ పురం అధ్య క్షుడు సందీప్ మాట్లాడుతూ గ్రామాల్లో గల ప్రజా సమస్యల పై పోరాటం చేస్తూ సర్పంచుల హక్కులను కాపాడే విధంగా గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తా మని చెప్పి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండలంలోని సర్పంచ్లు నాయకులు పాల్గొన్నారు. అనంతరం తంగళ్ళ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్,ఉప సర్పంచ్ కమిటీ కి సన్మానం చేయడం జరిగింది.టోనీ మాట్లాడుతూ ప్రజా పాలన లో పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సమస్యల పై పోరా టం చేస్తూ ప్రజల కు అందు బాటు లో ఉండాలని కోరారు.

# లో-వోల్టేజ్ సమస్యకు చెక్

## రైతులకు పగటిపూట 9 గంటల నాణ్యమైన విద్యుత్



గన్నవరం : రాష్ట్రవ్యాప్తంగా లో-వోల్టేజీ సమస్యను రూపుమాపి, రైతులకు పగటిపూట 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. సోమవారం గన్నవరం విమానాశ్రయ పరిధిలో ఏపీ ట్రాన్స్‌కో నిర్మించిన 132/33 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి_. విజయానంద్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మంత్రి గొట్టిపాటి రవికుమార్, సి పి డి సి ఎల్ సి ఎం డి పుల్లారెడ్డి, ఏపీ ట్రాన్స్కో జే ఎం డి సూర్య సాయి ప్రవీణ్ కృష్ణాజిల్లా సంయుక్త కలెక్టర్ నవీన్ లు కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేపదే విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపిందని, కానీ తమ ప్రభుత్వం చరిత్రలో తొలిసారిగా ఃట్రూ అప్ః చార్జీలకు బదులుగా ఃట్రూ డౌన్ః ద్వారా యూనిట్‌కు 13 పైసలు తగ్గించిందని మంత్రి గుర్తుచేశారు. భవిష్యత్తులో చార్జీలు పెంచే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇళ్లపై సోలార్ ఏర్పాటుకు రూ. 78 వేల వరకు రాయితీ ఇస్తున్నామని, ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీలకు అదనపు రాయితీతో సోలార్ విద్యుత్తును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. విద్యుత్ పంపిణీ నష్టాలను 18 శాతం నుండి 11 శాతానికి తగ్గించామని, దీనిని మరింత తగ్గించేందుకు సంస్కరణలు చేపడుతున్నామని వెల్లడించారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ కొత్తగా 75 వేల బోర్లకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి_. విజయానంద్ మాట్లాడుతూ.. విమానాశ్రయ అవసరాలతో పాటు గన్నవరం, విజయవాడ గ్రామీణ, కంకిపాడు మండలాల పరిధిలోని సుమారు 88 వేల సర్వీసులకు ఈ కొత్త సబ్ స్టేషన్ ద్వారా మేలు జరుగుతుందని తెలిపారు. దీనివలన కొన్ని లో వోల్టేజ్ సమస్యలు వస్తున్నాయన్నారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో అభివృద్ధి చెందుతున్న గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయముతో పాటు గృహ అవసరాలకు దృష్టిలో ఉంచుకొని అధిక స్థాయి వోల్టేజ్ సామర్థ్యంతో నేడు 132/3_వి గన్నవరం విమానాశ్రయం విద్యుత్ ఉపకేంద్రాన్ని 31 కోట్ల రూపాయల వ్యయంతో నెలకొల్పామన్నారు. గన్నవరం, విజయవాడ గ్రామీణ, కంకిపాడు మండలాల పరిధిలో గృహ సర్వీసులు 62 వేలు, వాణిజ్య సర్వీసులు 18, వేలు, పారిశ్రామిక సర్వీసులు 2 వేలు, వ్యవసాయ సర్వీసులు 6వేలు మొత్తం సుమారు 88 వేల సర్వీసులు లబ్ధి పొందుతున్నాయన్నారు. దీంతో గంగూరు విద్యుత్ ఉపకేంద్రంపై లోడ్ కూడా తగ్గుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం నాణ్యమైన విద్యుత్తు అందించాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ఉద్దేశంతో ఉన్నారన్నారు. ఇందులో భాగంగానే ట్రాన్స్మిషన్ నష్టాలు రాకుండాలని రాకుండా ఉండేందుకు వాణిజ్య రంగాల్లో అవసరాలను గుర్తించి కొత్తగా విద్యుత్ ఉప కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ.. మల్లవల్లి పారిశ్రామిక వాడ, రామవరప్పాడు, బాపులపాడు ప్రాంతాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కొత్త సబ్ స్టేషన్లను మంజూరు చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో 10 వేల సోలార్ రూఫ్ టాప్ లు ఏర్పాటు చేసేందుకు చొరవ చూపుతామని ఆయన హామీ ఇచ్చారు. తన నియోజకవర్గంలోని పురుషోత్తమ పట్నం 70 సంవత్సరాల కిందట స్వాతంత్రం రాకమునుపే విద్యుత్తు లైన్ ఉండేదని శాసనసభలో ప్రస్తావించామన్నారు. దాన్ని ఒకసారి మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పరిశీలించాలని కోరుతున్నామన్నారు. మల్లవల్లి పారిశ్రామిక వాడలో విద్యుత్ సమస్యతో పరిశ్రమలు ఇబ్బందులు పడుతున్నాయని చెప్పిన వెంటనే ఇంధనశాఖ మంత్రివర్యులు స్పందించి 132/33_వి విద్యుత్ కేంద్రం మంజూరుకు ఆమోదం తెలిపినందుకు మంత్రికి, ప్రధాన కార్యదర్శికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అలాగే రామవరప్పాడు లో రెండు 32_వి విద్యుత్ ఉప కేంద్రాలు, బాపులపాడు లో ఒక విద్యుత్ కేంద్రం అడిగిన వెంటనే మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తన నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని, విద్యుత్ ఉప కేంద్రాలకు స్థలాల కేటాయింపులో భూ సమస్య ఉందన్నారు. కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి త్వరగా విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం అనంతరం మంత్రి ప్రాంగణంలో మొక్కలు నాటారు. అలాగే విద్యుత్ శాఖ రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డైరెక్టర్లు ఏ_ వి భాస్కర్, జే వి రావు, వెంకట రమణమూర్తి, విమానాశ్రయం డైరెక్టర్ ఎంఎల్ కే రెడ్డి, విద్యుత్ శాఖ సీఈ సుదీవన్, ఎస్.ఈ. భాగ్యరాజ్, ఈ ఈ జయకర రాయ్, గన్నవరం తహసిల్దారు శివయ్య, ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహా రావు, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, గన్నవరం మండల టిడిపి అధ్యక్షలు గూడపాటి తులసి మోహన్, బీజేపీ నాయకులు కురుమద్దాలి ఫణికుమార్, జనసేన నాయకులు చిమటా రవివర్మ, టిడిపి నాయకులు గొడ్డళ్ల చిన్నరామారావు, చిరుమామిళ్ల సూర్యం, మూల్పూరి సాయి కళ్యాణి, ఆళ్ల వెంకట గోపాలకృష్ణ రావు, మొవ్వ వెంకటేశ్వరరావు, గుజ్జర్లపూడి బాబురావు, వేములపల్లి శ్రీనివాసరావు, మేడేపల్లి రమ, అన్నే హరికృష్ణ, జాస్తి శ్రీధర్, లంకే రంగారావు, కొండేటి వెంకటేశ్వరరావు, తంగిరాల శ్రీనివాసరావు, మొవ్వ వేణుగోపాల్, చిన్నాల లక్ష్మ నారాయణ, కర్రా ప్రసాద్ పాల్ , పలువురు విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నినాన్ సేవలు అభినందనీయం

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం



నాగార్జునసాగర్ జనవరి 5 వాయిస్ టుడే ప్రతినిధి: సేవా దృక్పథంతో పేదవారికి సహాయం చేయడమో లో ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలో ముందుంటున్నారు.విబిఎన్ ఫౌండేషన్ అండ్ సర్వీసెస్ ఫౌండర్ అయిన దాసరి నినాన్ అలాగే ఫౌండేషన్ డైరెక్టర్ నూకల చెన్నారెడ్డి వీరు సమాజంలో చేస్తున్న సేవలకు ప్రజల అభినందిస్తున్నారు. నందికొండ మున్సిపాలిటీ, హిల్ కాలనీ_నాల్స్ చెందిన మూలింటి రామాంజనేయులు (సాకలి అప్ప) ఇటీవల అనారోగ్యం పాలయ్యారని తెలుసుకొని సోమవారము నినాన్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సైదేందర్(చిట్టి) మరియు సిపిఐ నాయకులు వల్లెపు నాగార్జున పాల్గొన్నారు.

# టీఎస్ యుటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి 05 : టీఎస్ యుటీఎఫ్ క్యాలెండర్, డైరీ ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ లోని తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థలకు నాణ్యమైన బోధన్ అందించేందకు ఉపాధ్యాయులు అంకిత భావం తో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఝఖఖీ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు పర్కాల రవీందర్, జంగిటి రాజు లు మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న 5 డిఏ లను విడుదల చేసి , పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని , ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరించాలని, సీనియర్ ఉపాధ్యా యులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండమ నేని మహేందర్ రావు, కోశాధికారి అంబటి రమేష్, జిల్లా కార్యదర్శులు కొత్వాల్ ప్రవీణ్ , అడేపు శివకుమార్, కోటగిరి లక్ష్మణ్, తిరుపతి జాదవ్, గాలిపెల్లి సంతోష్, ఏంఎస్టీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బెజగం సురేష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 26 ఫిర్యాదులు స్వీకరణ

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి 05 : రాజన్న సిరిసిల్ల జిల్లా లోని ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమ వారం జిల్లా పోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్ట పరం గా త్వరితగతిన పరిష్కరించాలని ఆదే శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ,ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదు లు స్వీకరించి, అవసరమైతే క్షత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదు దారునికి పోలీస్ శాఖ పై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షంచు కుంటూ ప్రజలకు మరింత సమర్ధ వంతం గా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# గురుకులాల్లో ప్రవేశాలు ప్రారంభం

## 2026-27 విద్యాసంవత్సరానికి దరఖాస్తుల ఆహ్వానం

## ఈనెల 21లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

## మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇదే సరైన సమయం

## నాగార్జునసాగర్ గురుకుల ప్రిన్సిపాల్ రవికుమార్

నాగార్జునసాగర్ జనవరి 5 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాంఘిక,గిరిజన, వెనుకబడిన తరగతుల బీసీ జనరల్ గురుకుల విద్యాలయలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ దరఖాస్తు తేదీ జనవరి 21,2026 చివరి దశకు చేరుకుంది,ఈ నేపథ్యంలో సోమవారం నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు,ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారిణి స్వప్న ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాలలో విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక సువర్ణ అవకాశం కల్పించిందన్నారు,5వ తరగతిలో ప్రవేశంతో పాటు,6 నుండి 9వ తరగతుల్లో మిగిలి ఉన్న ఖాళీల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు కేవలం చదువు మాత్రమే కాకుండా విద్యార్థుల్లోని నైపుణ్యతను పెంపొందించేందుకు ఇక్కడ ప్రత్యేక శిక్షణ ఇస్తారు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఇంగ్లీష్ మీడియం బోధన, ఉచిత వసతి, పౌష్టికాహారం అందించడం ఈ సంస్థల ప్రత్యేకత అని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఇదొక



గొప్ప సువర్ణ అవకాశమానరు,అయితే దరఖాస్తు చివరి తేదీ జనవరి 21,2026 పరీక్ష తేదీ ఫిబ్రవరి 22,2026 (ఉదయం 11 నుండి 1 వరకు) కొనసాగుతుందని ఆయన కొనియాడారు. గురుకుల దరఖాస్తులు ప్రభుత్వ వెబ్‌సైట్ అధికారిక పోర్టల్ https://tgcet.cgg.gov.in ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఒక ఫోన్ నంబర్‌పై ఒకే దరఖాస్తుకు మాత్రమే అనుమతి ఉంటుంది,కాబట్టి వివరాలు నమోదు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు,గడువు సమీపిస్తున్న తరుణంలో వెబ్‌సైట్‌పై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది,కాబట్టి చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే ఆన్‌లైన్ కేంద్రాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# రోడ్డు భద్రతా మాసోత్సవం.. మైనర్ల డ్రైవింగ్ చట్టవిరుద్ధం

## విద్యార్థులకు మోటార్ వాహన చట్టాలపై అవగాహన

## జిల్లాలోని పలు స్కూల్ బస్సుల తనిఖీ



వేములవాడ (వాయిస్ టుడే న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా జనవరి 05 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ (నంది కామన్ స్కూల్)లో విద్యార్థులకు మోటార్ వాహన నిబం ధనలు, రోడ్డు భద్రతపై విస్తృత అవగా హన కార్యక్రమాన్ని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ ఆదేశా నుసారం సోమ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రజనీ దేవి విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోడ్డు భద్రత అనేది కేవలం వాహనదారులకే కాకుండా, రోడ్డును ఉపయోగించే ప్రతి పౌరుడికి సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించ డమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ?ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవడం ద్వారా ప్రాణనష్టాన్ని నివారించవచ్చని ఆమె వివరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం, జీబ్రా క్రాసింగ్ వద్ద పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. ముఖ్యంగా అప్రాప్త వయస్సులో (మైనర్లు) వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ఇది ప్రాణాంతకం కావడమే కాకుండా తల్లిదండ్రులను కూడా ఇబ్బందులకు గురిచేస్తుందని హెచ్చరించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అతివేగం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు కూడా నిబంధనలు పాటించేలా ప్రోత్సహించాలని సూచించారు. ?పాఠశాల కరస్పాండెంట్ శ్రీ సన్నిధి వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన ప్రయాణాన్ని అలవరుచుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు రజనీ దేవి సమాధానాలు ఇచ్చి అవగాహన కల్పించారు. ‹మీ భద్రతే మీ భవిష్యత్తు› అనే సందేశంతో ముగిసిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, రవాణా శాఖ సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జిల్లాలో స్కూల్ పిల్లలతో వెళ్తున్న స్కూల్ బస్సులను తనిఖీ చేసి స్కూల్ బస్సులో ఉండాల్సిన ఫైర్ సేఫ్టీ, మంచినీటి సదుపాయం, మెడికల్ కిట్ ఫస్ట్ ఎయిడ్ బాక్స్, అటెండర్ గురించి తనిఖీలు నిర్వహించి పిల్లలకు స్కూల్ బస్ డ్రైవరకు నియమ నిబంధనల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సహాయక మోటారు వాహనాల తనిఖి అధికారి పృధ్వి రాజ్ వర్మ, సిబ్బంది పాల్గొన్నారు.




## నో హెల్మెట్ నో పెట్రోల్ : ఎస్సై కృష్ణయ్య

మాడుగులపల్లి జనవరి 5(వాయిస్ టుడే): రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశానుసారం సోమవారం మాడుగులపల్లి ఎస్ ఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో మండలంలోని మాడుగులపల్లి, ఆగా మోత్కూర్ కుక్కడం గ్రామాలలో ఉన్న పెట్రోల్ బంక్ మేనేజర్లు సూపర్ వైజర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ఎవరైనా కూడా హెల్మెట్ ధరించి వస్తేనే పెట్రోల్ పోయాలని, హెల్మెట్ లేనియెడల నిర్మోహమాటంగా పెట్రోల్ పోయాబోమని చెప్పాలని పెట్రోల్ బంక్ వాళ్లకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేయకపోతే కఠినమైన చర్యలు కూడా తీసుకోవడానికి వెనకాడ బోమని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో వారితోపాటు పోలీస్ సిబ్బంది యాదయ్య బాలు సురేష్ లు పాల్గొన్నారు.




## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

మక్తల్ డిసెంబర్ 5 వాయిస్ టుడే ప్రతినిధి: లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో ప్రోగ్రాం చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు, పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైనట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యాంజనేయులు తెలిపారు. ఇందులో భాగంగా సుమారు 60 మంది వరకు కంటి పరీక్షలు నిర్వహించగా... కంటి శస్త్ర చికిత్స అవసరమైన 30 మందిని పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించారు. లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుంచి వేలాదిమందికి ఉచిత కంటి చికిత్సలు నిర్వహించామని, దీంతోపాటు ఇతర సేవా కార్యక్రమాలు సైతం చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, బి.అంబాదాస్ రావు, గవినోళ్ల జైపాల్ రెడ్డి, బి. రమేష్, శరణప్ప, కంటి వైద్య నిపుణులు జ్యోతి, సిబ్బంది ఖాజా తదితరులు పాల్గొన్నారు.



## మేడారం జాతరకు మంత్రి వాకిటి శ్రీహరికి ఆహ్వానం

మక్తల్ డిసెంబర్ 05 వాయిస్ టుడే ప్రతినిధి: మేడారం లో జరగబోయే సమ్మక్క సారలమ్మ జాతరకు రాష్ట్ర క్రీడా,పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారిని.. రాష్ట్ర మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఇద్దరూ ఆహ్వానించారు. సోమవారం అసెంబ్లీ హాల్ లో స్వయంగా ఆహ్వాన పత్రికను మంత్రి వాకిటి శ్రీహరి గారికి కి అందజేశారు. ఈ నెల 29 న ప్రారంభం కానున్న ప్రపంచం లోనే అతి పెద్ద గిరిజన జాతర కు రావలసిందిగా మంత్రి శ్రీహరి గారికి ఆహ్వానం పలికారు . జాతరకు తాను తప్పకుండ వస్తానని ఇరువురు మంత్రులకు ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.

## కొత్తగా వార్డుల విభజన చేపట్టాలి



రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలో పలు రాజకీయ పార్టీల నాయకులు వార్డుల విభజన చేపట్టాలని పురపాలక సంఘ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఇట్టి సందర్భంగా వారు సందర్భంగా మాట్లాడుతూ.. పాత వార్డుల్లో ఇంటి నెంబర్ ప్రకారంగా వార్డు ఓటర్ జాబితాలో ఒక వార్డు నుండి మరోవార్డులోకి ఓటర్లు వెళ్లారని రహదారి, కాలనీలను పరిగణలోకి తీసుకొని కొత్తగా వార్డుల విభజన చేపట్టాలని .ఇంటి నెంబర్ ను పరిగణంలోకి కాకుండా ఒక కాలనీని యూనిట్ గా చేసుకొని వార్డులను విభజిస్తే పాలనపరంగా అభివృద్ధి పరంగా సులువుగా ఉంటుందన్నారు. ఇంటి నెంబరు ఒకచోట ఉండి మరో వార్డులో ఓటర్లుగా నమోదయ్యాలని ఇంటి నెంబర్లతో కాకుండా జగిత్యాల్ మున్సిపాలిటీ కాలనీలను యూనిట్ గా చేసుకుని తయారుచేసిన ఓటర్ విభజన మాదిరిగా రాయికల్ మున్సిపాలిటీని 12 వార్డులకు సరిపడా ఓటరు ముసాయిదా జాబితాను తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మ్యాకల రమేష్,కల్లెడ ధర్మపురి, కొయ్యడి మహిపాల్,రామ్మూర్తి,మున్ను,షాకీర్, మున్ను, పొన్నం శ్రీకాంత్,కదుకుంట్ల నరేష్,రాజీవ్, నాగరాజు,రాజారెడ్డి,శివ,కటకం సాయి, తదితరులు పాల్గొన్నారు.

## మహేంద్ర కుమార్ ముంబై మెరథన్‌లో రాణింపు



విజయవాడ కృష్ణా జిల్లా : విజయవాడ (ఎనికేపాడు)కి చెందిన మహేంద్ర కుమార్ తాజాగా లి'స్పిరిట్ ఆఫ్ ముంబై మెరథన్లలిలో ప్రతిభ చూపుతూ హాఫ్ మెరథన్‌లో విజయం సాధించారు. 45 ఏళ్ల మహేంద్ర 21 కిలోమీటర్ల రేస్‌ను 2:38 గంటల్లో పూర్తి చేసి తన ఫిట్‌నెస్‌ను ప్రదర్శించారు. అత్యంత స్ఫూర్తిదాయక విషయం ఏమిటంటే, ఆయన ఏ స్పాన్సర్షిప్ లేకుండా తన సొంత ఖర్చుతో ?20,000 వెచ్చించి పోటీలో పాల్గొన్నారు. ఈ విజయంతో మహేంద్ర ఇప్పటివరకు మొత్తం 5 మెడల్స్ సాధించారు.

## కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్డ్ బాండ్ అందజేత


### రూ.2,50,000 బాండ్ అందించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి 05 : రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వం ద్వారా మంజూరైన కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్డ్ బాండ్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన జక్కుల ప్రియాంక కులాంతర వివాహం చేసుకొని ప్రభుత్వ ప్రోత్సాహక కోసం ఎస్సీ సంక్షమ శాఖకు దరఖాస్తు చేసుకు న్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సంక్షమ శాఖ నుంచి మంజూరు అయిన రూ. 2,50,000 విలువైన ఫిక్స్డ్ బాండ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో సోమవారం జక్కుల ప్రియాంక కు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. జిల్లాలో ఇప్పటిదాకా 180 దరఖాస్తులు రాగా, 57 మందికి రూ.1 కోటి 42 లక్షల 60 వేలు పంపిణీ చేశా మని, మరో 11 మందికి త్వరలో నే ప్రోత్సాహక ఫిక్స్డ్ బాండ్లను పంపిణీ చేస్తామని, మిగతా వారికి ఎస్సీ కమిషన ర్ నుంచి మంజూరు అయిన తర్వాత ఇస్తామని జిల్లా ఎస్సీ సంక్షమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నయ్య గౌడ్‌ను పరామర్శించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జనవరి–05 వాయిస్ టుడే: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ తండ్రి అంతటి రాయలింగు గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించడంతో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం విచ్చేసిన పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, అంతటి అన్నయ్య గౌడ్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. అన్నయ్య గౌడ్ కు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మాజీ మార్కెట్ చైర్మన్ గజ బింకార్ జగన్, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, చింతల రాజు, దున్నపోతుల రాజయ్య, దుగ్యాల సంతోష్ రావు, న్యాతరి దేవేందర్ గాదాసు రవీందర్ నోముల శ్రీనివాస్ రెడ్డి, సజ్జద్ తదితరులు ఉన్నారు.





## జాతీయ రహదారి భద్రత మా సో ఉత్సవాలు సందర్భంగా డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

### పలు సూచనలు సలహాలు అందజేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యోగేశ్వర్ జాదవ్

హుస్నాబాద్ వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 6 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో హుస్నాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యోగేశ్వర్ జాదవ్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా ఈనెల ఒకటి నుండి 31 తారీకు వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయని వాటి సందర్భంగా ఈరోజు పాఠశాల బస్సు డ్రైవర్లకు అటెండెన్స్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో యోగేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ డ్రైవర్లు పిల్లలను ఇంటి వద్ద దించే వరకు బాధ్యత వహించాలని అంతే కాకుండా కచ్చితంగా యూనిఫామ్ ధరించి డ్రైవింగ్ చేయాలని అంతేకాకుండా డ్రైవింగ్ సమయంలో ఏదైనా అనారోగ్య సమస్య వస్తే వెంటనే యజమాన్యానికి తెలియజేయాలని మద్యపానం సేవించి డ్రైవింగ్ చేయవద్దని డ్రైవర్లు సెల్ఫోన్ వాడవద్దని ఒకవేళ ఏదైనా అత్యవసరం అనిపిస్తే పక్కకు ఆపి ఫోన్ మాట్లాడాలని తెలియజేశారు అంతేకాకుండా డ్రైవర్లు తల్లిదండ్రులతో మర్యాదగా ప్రవర్తించాలని వర్షాకాలంలో బస్సులు నడిపేటప్పుడు జాగ్రత్తగా నడపాలని వాహనాలను ఓవర్టేక్ చేయవద్దని నెమ్మదిగా వెళ్లాలని ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని తగు సూచనలు సలహాలు తెలియజేశారు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని కచ్చితంగా రక్షంచాలని అలా రక్షంచడం వలన మనవతా దృక్పథన్ని చాటుకోవడం జరుగుతుందని తెలియజేశారు. డ్రైవర్లు ఎవరికి ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకు వస్తే వారికి తగిన పరిష్కారం చూపిస్తానని తెలియజేశారు స్కూల్ యాజమాన్యాలకు కూడా ట్రాఫిక్ నిబంధనలు వాటికి సంబంధించిన వివరాలను అందిస్తామని హుస్నాబాద్ ప్రాంతాన్ని ఫ్రీ ఆక్సిడెంట్ జోన్ గా నిర్మించడంలో అందరూ సహకరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ స్కూల్ ప్రిన్సిపల్ కరెస్పాండెంట్ ఆర్టిఐ అధికారులు డ్రైవర్లు అటెండెన్సులు తదితరులు పాల్గొన్నారు.




## శాతవాన ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ అవగాహన సదస్సు

### ముఖ్య వక్తగా డాక్టర్ శంకర్రావు ముశీజంప్రసంగం...

### పరిశోధన ఆవిష్కరణలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్...

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 6: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని శాతవాహన విశ్వవిద్యాలయం, హుస్నాబాద్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో 5 జనవరి 2026 న ఒకరోజు జాతీయ స్థాయి అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమం శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, రిజిస్ట్రార్ డా. పి. సతీష్ కుమార్, మరియు ప్రిన్సిపాల్ డా._. తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య వక్తగా డా. శంకర్ రావు ముంజం పాల్గొని ఫ్రా= మరియు పేటెంట్లపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, పరిశోధన, ఆవిష్కరణలపై అవగాహన పొందారు.



## పోట్లపల్లి దేవస్థానాన్ని అభివృద్ధి చేయాలి - హిందూ సంఘాల డిమాండ్

### ఆలయం ముందు హిందూవాహిని, హిందూ సంఘాల నిరసన

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 6 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలో ఈ రోజు హుస్నాబాద్ మండలంలోని ప్రసిద్ధ శ్రీ స్వయంభూ రాజరాజేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ హిందూవాహిని, హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హిందూ సంఘా నాయకులు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వేములవాడ పుణ్యక్షేత్రం తరువాత పోట్లపల్లి దేవా స్థానాన్ని ఆ స్థాయిలో అభివృద్ధి చేస్తానని, మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో బాండ్ పేపర్ రాసి హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా గుడి అభివృద్ధి చెందలేదని, మంత్రి అభివృద్ధి చేస్తారని, భక్తులు, ప్రజలు ఆశించిన ఫలితం లేదని, మంత్రి మాటలకు పరిమితమైరని విమర్శించారు. మహాశివరాత్రి పర్వదినాన భక్తులకు మౌళిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా మంత్రి ఆలయంలో టాయాలెంట్స్, మంచినీటి సౌకర్యం, విశ్రాంతి భవనాలు, షేడ్స్, ఆలయ ముఖద్వార నిర్మాణం పూర్తి చేసి, మహాశివరాత్రి వరకు భక్తులకు సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు..

హిందూ సంఘాల నాయకులు కవ్వ వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ హిందువుల పట్ల మంత్రి నిర్లక్ష్యం వహిస్తున్నారనా, క్రిస్మస్, రంజాన్ పండుగలకు ప్రత్యేక నిధులు కేటాయించి, వారి పండుగలు ప్రభుత్వం నిర్వహించి, సంబురాల్లో పాల్గొంటుతోందని, హిందువులపై ఎందుకు ఇంత నిర్లక్ష్యమని ప్రశ్నించారు. వెంటనే ఆలయ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి, మహాశివరాత్రి పర్వదినాన భక్తులకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. హిందూ వాహిని జిల్లా సహా సంయోజక్ పూదరి వెంకటేష్ మాట్లాడుతూ గతంలో అభివృద్ధి నోచుకోలేదని, ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ గుడి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు పెందోట అనిల్, గోళ్లపెల్లి వీరాచారి, గాదాసు రాంప్రసాద్, వరియోగుల అనంతస్వామి, పోలోజు రాజేందర్ చారీ, వడ్డెపల్లి లక్ష్మయ్య, అశాడపు శ్రీనివాస్, బొప్పిశెట్టి సాయిరామ్, అబ్బిడి లింగారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
మంగళవారం 6 జనవరి 2026



## ప్రజావాణి ఫిర్యాదులను వారంలోగా పరిష్కరించాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్

నల్లగొండ జనవరి 5 (వాయిస్ టుడే) : పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించార . ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పరిష్కరించిన ఫిర్యాదులకు ఆన్లైన్లోనే ఎండార్స్ మెంట్ ఇవ్వాలని ,ఒకవేళ ఏదైనా ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే పరిశీలించి క్షేత్రస్థాయి నుండి రిపోర్టు తెప్పించి వెంటనే పరిష్కరించాలని చెప్పారు. జిల్లా అధికారులు, ఆర్డీవోలు, సబ్ కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రజావాణి ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు,తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున ప్రజావాణిలో ప్రత్యేకించి ఎప్పటికప్పుడే ఫిర్యాదుదారుకు సమాచారం చెప్పేలా డి ఆర్ డి ఓ, గృహ నిర్మాణ శాఖ పీడీలు లాప్టాప్ తో సహా ఒక మనిషిని ప్రజావాణిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి సోమవారం ముఖ్యమైన అంశాలు, నివేదికలు, పథకాల అమలు తదితర అంశాల పై ప్రజావాణి తర్వాత జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో సమీక్షించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన సమాచారంతో జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. సర్పంచులకు శిక్షణ ఇచ్చేందుకు గాను జిల్లా కేంద్రంలో రెండు వేదికలను గుర్తించడం జరిగిందని, అలాగే వార్డు సభ్యులకు కూడా శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలలో ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి సంబంధిత మున్సిపల్ మండలాల ప్రత్యేక అధికారులు సమీక్షించి తనకు నివేదిక సమర్పించాలని తెలిపారు.

## ఓటరు జాబితాలో అభ్యంతరాల పరిష్కారానికి పక్కా చర్యలు

### రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం: నందికొండ కమిషనర్ చింతా వేణు



నాగార్జునసాగర్ జనవరి 5 వాయిస్ టుడే ప్రతినిధి: నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనే ధ్యేయంగా యంత్రాంగం పనిచేస్తోందని మున్సిపల్ కమిషనర్ చింతా వేణు తెలిపారు,సోమవారం నందికొండ మున్సిపల్ కార్యాలయంలో ఎలక్టోరల్ రోల్ ఓటర్ల జాబితా ప్రచురణ,దానిపై ఉన్న అభ్యంతరాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నేతలు జాబితాలోని పలు అంశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు,ఈ నేపథ్యంలో కమిషనర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి తనిఖీల ద్వారానే తుది జాబితా నిర్ణయం అవుతుందని ఆయన వెల్లడించారు రాజకీయ పార్టీలు ఇచ్చిన ప్రతి అభ్యంతరాన్ని మేము పరిగణలోకి తీసుకుంటాం కేవలం కార్యాలయానికే పరిమితం కాకుండా,ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో విచారించి,తప్పులను సరిదిద్దుతాం అని స్పష్టం చేశారు,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే తమ ప్రాధాన్యత అని ఆయన పేర్కొన్నారు. అలాగే ఈ సమావేశంలో అందిన ఫిర్యాదులు,అభ్యంతరాలను ఏమాత్రం జాప్యం చేయకుండా తక్షణమే జిల్లా ఎలక్షన్ సెల్కు పంపాలని కార్యాలయ సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.ఎన్నికల నిబంధనల మేరకు గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, వివిధ పార్టీల ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలి.. వినయ్ భాస్కర్ మంత్రి కావాలి

### తెలంగాణ ఉద్యమకారుడు చాగంటి రమేష్

### అయ్యప్ప మాల విరమణ భాగంగా శబరిమలలో పాదయాత్ర




హనుమకొండ, వాయిస్ టుడే: వరంగల్ పశ్చిమ నియోజవర్గానికి చెందిన తెలంగాణ ఉద్య కారుడు, బీఆర్ఎస్ నాయకుడు చాగంటి రమేష్ తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్,మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పై తన అభిమానాన్ని చాటుకున్నారు. అయ్యప్ప స్వామి మాల ధరించి 101 రోజు పూర్తి అయినా సందర్భంగా ఇరుముడితో శబరిమలై బయలుదేరారు. పంబా నుంచి అయ్యప్ప సన్నిధానం వరకు చిన్న పాదంతో వెళుతున్న మార్గంలో ‹తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని..వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో దాస్యం వినయ్ భాస్కర్ మళ్లీ భారీ మెజారితో గెలుపొంది తెలంగాణ రాష్ట్రానికి మంత్రి కావాలని ఆకాంక్షస్తూ నెత్తిన ఇరుముడితో చేతిలో ఫ్లెక్సీతో ఇరుముడి సమర్పించేందుకు వెళ్లారు. పంబా నుంచి అయ్యప్ప సన్నిధానం వరకు చేరుకొని మొక్కలు తీర్చుకున్నారు. అయ్యప్ప స్వామిని దర్శించుకున్న వారిలో రుద్రోజ్ సంపత్, పలువురు అయ్యప్ప స్వాములు ఉన్నారు.

## ఆటోలో రూ. 4 లక్షల విలువైన బంగారు, వెండి నగలతో కూడిన బ్యాగ్ మరచిపోయిన మహిళ

### కొద్ది గంటల్లోనే ఆటోను గుర్తించి బ్యాగ్ అప్పగించిన చిన్నచౌకు పోలీసులు..

### పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపిన మహిళ




కృష్ణా/కడప/గన్నవరం: రూ.4 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలతో కూడిన హ్యాండ్ బ్యాగ్ ను ఆటో నుండి దిగే సమయంలో మరచిపోయి దిగిపోయింది. దీంతో, ఇంటికి వెళ్ళాక హ్యాండ్ బ్యాగ్ లేనట్లు గుర్తించి చిన్నచౌకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. చిన్నచౌకు సి.ఐ జి.ఓబులేసు తక్షణమే స్పందించి సి.సి_మెరాల సాయంతో ఆటోను గుర్తించి అందులో సీట్ వెనక వైపు భాగంలో ఉన్న హ్యాండ్ బ్యాగ్ ను తీసుకుని బాధితురాలికి అందచేశారు. హ్యాండ్ బ్యాగ్ అందుకున్న మహిళ చిన్న చౌకు సి.ఐ జి.ఓబులేసు కు, పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలియచేశారు. వివరాలు.... కడప సిటీ, ప్రకాష్ నగర్ కు చెందిన కొమ్మునూరి మానస అనే మహిళ బద్వేలు కు వెళ్లి ఈ నెల 2 వతేదీన రాత్రి సుమారు 07.30 గంటలకు కడపకు వచ్చి కడప బస్టాండ్ వద్ద నుండి ఆటో తీసుకొని తన లగేజ్ బ్యాగులు మరియు పిల్లలతో పాటుగా ఇంటికి వెళ్లారు. తర్వాత తన హ్యాండ్ బ్యాగ్ చూసుకోగా కనపడలేదని, చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా వెంటనే చిన్నచౌక్ పోలీసు వారు స్పందించి సీసీ_మెరాలు చెక్ చేసి ఆటోను గుర్తించి ఆటో డ్రైవర్ అయిన కడప సిటీ, బిఎమ్ స్ట్రీట్ కు చెందిన షేక్ ఖాజామొహిద్దీన్ ను పిలిపించి, ఇప్పటికీ ఆటోలో వెనుక వైపు చూడకుండా అలాగే ఉండిన హ్యాండ్ బ్యాగ్ ను స్వాధీనం చేసుకున్నారు. అందులో ఉన్న 50 గ్రాములు బరువు గల బంగారు వస్తువులు, సుమారు 100 గ్రాములు బరువు గల వెండి వస్తువులను, వాటి విలువ సుమారు =ం:4,00,000/- రూపాయలు ను చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. ఓబులేసు , సబ్ ఇన్స్పెక్టర్లు ఎన్. రాజరాజేశ్వర రెడ్డి,ౖా. రవికుమార్ లు భాదితురాలు అయిన కొమ్మునూరి మానస కు అప్పగించారు. ఆటోడ్రైవర్ ఖాజా మొయిద్దీన్ ప్రశంసించి, ఆటోడ్రైవర్ నిజాయితీ గుర్తించి ఆటోడ్రైవర్ కు =ం:500/- రూపాయలు ప్రోత్సాహకం అందచేశారు.

## నేడు వేములవాడలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేత



వేములవాడ (వాయిస్ టుడే ప్రతినిధి): రాబోయే మహా శివరాత్రి జాతర 2026ను పురస్కరించుకుని పట్టణంలో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా విద్యుత్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా హెచ్‌టీ, ఎల్‌టీ విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనులను మంగళవారం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో రేపు జనవరి 6న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యానగర్, భవానీ నగర్, అంజనీ నగర్, కోరుట్ల బస్టాండ్ పరిసరాలు, సాయి నగర్, కొనాయిపల్లి రోడ్ మరియు మల్లారం రోడ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని అధికారులు కోరారు.




## విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం

### ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో అవగాహన సదస్సు

### పెద్దపల్లి జిల్లా ఎ.ఎం.వి.ఐ మధు

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జనవరి-05 వాయిస్ టుడే: రోడ్డు భద్రతపై అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని పెద్దపల్లి జిల్లా ఎ.ఎం.వి.ఐ మధు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా ఎ.ఎం.వి.ఐ మధు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, పాఠశాల డ్రైవర్లు, ఉపాధ్యాయులకు రోడ్డు భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అయిన అధిక వేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంపై వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగం ఎంత ముఖ్యమో విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. అలాగే ట్రాఫిక్ సంకేతాలు, జీబ్రా క్రాసింగ్ వినియోగం, పాదచారుల భద్రతపై అవగాహన కల్పించారు.విద్యార్థులు చిన్న వయసు నుంచే రోడ్డు భద్రత నియమాలను అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతకు సంబంధించిన బాధ్యతను తీసుకోవాలని ఆయన సూచించారు. డ్రైవర్లు మరింత అప్రమత్తంగా వాహనాలు నడపాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో భద్రతా నియమాలపై చైతన్యం తీసుకురావాలని కోరారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై విలువైన సమాచారాన్ని పొందారు. పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం అందరిలోనూ రోడ్డు భద్రతపై బాధ్యతాయుతమైన దృక్పథన్ని పెంపొందించిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, డ్రైవర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కలిసిన కోహిర్ మండల అధ్యక్షలు వైద్యనాథ్







ఝురాసంగం జనవరి 05 (వాయిస్ టుడే): కోహిర్ మండల కేంద్రమైన మండలంలోని పైడి గుమ్మల్ సర్పంచ్ శ్రీకాంత్.వార్డ్ మెంబర్స్ కొత్తూరు వార్డ్ మెంబర్ యాదయ్య మండల ప్రధాన కార్యదర్శి రామరాజు జహీరాబాద్ అసెంబ్లీ సోషల్ మీడియా కో కన్వీనర్ సతీష్ నాయకులు కార్యకర్తలను భారతీయ జనతా పార్టీ కేంద్ర బొగ్గు గనుల శాఖ మాత్యులు గౌరవనీయులు కిషన్ రెడ్డి. రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు. రామచందర్ రావు. మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



## సపాయి కార్మికులకు నిత్యావసర సరుకుల కిట్ - అందించిన సర్పంచ్ తలారి నాగమణి

రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో సాపాయి కార్మికులకు ఆరోగ్యం సంరక్షణను దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతి నెల మూడు సబ్బులు నాలుగు బట్టల సబ్బులు,అరకిలో సర్ఫ్ మరియు కొబ్బరినూనె తదితర సామాగ్రిని అందజేయనున్నట్లు గ్రామ సర్పంచ్ తలారి నాగమణి తెలిపారు. ఈ నెల దాత రాజు సహకారంతో సరుకులు పంపిణీ చేశారు ఇట్టి సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే 5 సంవత్సరాల పాటు ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది. స్వల్ప కాల వ్యవధిలో రెండు సఫాయి కార్మికులకు రెండు లక్షల రూపాయల వ్యక్తిగత ప్రమాద భీమా పాలసీలు సౌకర్యం కల్పించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.




## నవ మహిళా సాధికార కేంద్రంలో మహిళలకు చెక్కుల పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 5: నవ లిమిటెడ్ , పాల్వంచ సామాజిక కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన నవ మహిళా సాధికార కేంద్రంలో తాటి ఆకుల కళాకృతులు విక్రయించడం ద్వారా యూనిఫామ్స్ కుట్టడం ద్వారా రూ.1,21,600/-వచ్చిన నగదు రమా దేవినేని చెక్కును మహిళలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రమా దేవినేని మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం,సమాజం అభివృద్ధి చెందుతుంది. మహిళలు అన్ని రంగాల్లో ముందుడాలని ఆ కుటుంబం ఎప్పుడూ ఆనందమ యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ,దివ్య విద్యార్థులు పాల్గొన్నారు.



## కాజీపేటలో అట్టహాసంగా 58వ జాతీయస్థాయి ఖో ఖో పోటీలు

### ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు జరగనున్న పోటీలు

### 29 రాష్ట్రాల నుంచి రానున్న 79 జట్లు

### హాజరుకానున్న 2000 మంది క్రీడాకారులు,టెక్నికల్ అఫీషియల్స్, అధికారులు

### ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

కాజీపేట, వాయిస్ టుడే: భారత ఖోఖో ఫెడరేషన్ సౌజన్యంతో తెలంగాణ ఖోఖో ఆఅసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు ఐదు రోజులపాటు కాజీపేటలోని రైల్వే స్టేడియంలో అట్టహాసంగా 58వ జాతీయస్థాయి ఖో ఖో పోటీలను నిర్వహించనున్నామని తెలంగాణ రాష్ట్ర ఖోఖో సంఘ అధ్యక్షులు,రాష్ట్ర ఆయిల్ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. సోమవారం కాజీపేట రైల్వే స్టేడియంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి నాతీ కృష్ణమూర్తి తో కలిసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి సీనియర్స్ మహిళలు,పురుషుల ఖోఖో పోటీలలో దేశంలోని 29 రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలు,రైల్వే,ఎయిర్‌పోర్ట్ అథరిటీ,ఆల్ ఇండియా పోలీస్,కేంద్ర బెటాలియన్స్ నుంచి 40 పురుషుల జట్లు 39 మహిళల జట్లు పాల్గొంటున్నాయని వారు తెలిపారు. ఈ పోటీలను ఘనంగా నిర్వహించేందుకు రైల్వే స్టేడియంలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహిళా క్రీడాకారులకు రామన్ హై స్కూల్,ఎంజె పిహై స్కూల్,నారాయణ జూనియర్ కళాశాల,అక్షర హై స్కూల్ లలో మరియు పురుషులకు తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల,మాస్టర్ జీ ఉన్నత పాఠశాల,బిషప్ బెరేట హై స్కూల్, రామప్ప పోలీస్ అకాడమీ,రైల్వే ట్రైనింగ్ సెంటర్,జెఎన్ఎస్ హనుమకొండ,రామప్ప ఇంజనీరింగ్ కళాశాలలో వసతి ఏర్పాటు చేశామన్నారు.





# వేములవాడలో పటేల్ క్రికెట్ లీగ్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### కొండ దేవయ్య పటేల్,రజనీకాంత్ సంగాని

### తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్

వేములవాడ, జనవరి 5 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణంలో తేది 09,10,11 న మున్నూరు కాపు పటేల్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ జరుగుతుందనీ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోయిన సారి కరీంనగర్ జిల్లా కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ జరిగిందని, ఈ సారి వేములవాడ పట్టణంలో జరుపుతున్న ఈ టోర్నమెంట్ కి తెలంగాణ రాష్ట్రం నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి 50కి పైగా క్రికెట్ టీములు తలపడను న్నాయని, ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పటేల్ యువత వస్తున్నారని, వారికీ అన్ని విధాలా సదుపాయాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రముఖులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పటేల్ క్రికెట్ టోర్నమెంట్ వాల్ పోస్టర్ ను కొండ దేవయ్యతోపాటు, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ కన్వీనర్ రజినీకాంత్ సంగాని, పొలాస నరేందర్, మారం కుమార్, కొప్పుల ప్రసాద్, రాచర్ల రాజు, తోగరి కరుణాకర్, సిర్రం ప్రసాద్ కొప్పుల స్వామి లు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.






## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### అదనపు జూనియర్ సివిల్ జడ్జి అయేషా సరీనా

హుజూర్ నగర్ జనవరి 05 (వాయిస్ టుడే ప్రతినిధి): రోడ్లపై ప్రయాణం చేస్తున్న ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా కోరారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఆమె న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులతో కలిసి స్థానిక కోర్టు నుండి హుజూర్ నగర్ పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కోర్టు ప్రాంగణంలో సభికులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించి వాహనాల నడపడం చట్ట విరుద్ధమన్నారు. రోడ్ల పక్కన ఏర్పాటు చేసిన భద్రత సూచికలను తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనాలు నడుపుతున్నప్పుడు సెల్ ఫోన్ లో మాట్లాడటం నేరమన్నారు. రోడ్డు నియమాలను ఉల్లంఘించిన వారు మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం శిక్షకు అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నాగేష్ రాథోడ్, ఎంఎస్ రాఘవరావు, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, పసుపులేటి వీరు, సైదా హుస్సేన్, నారాయణరెడ్డి, నాగపాష, అడవి రాముడు, రామారావు, స్థానిక ఎస్ ఐ మోహన్ బాబు, కోర్టు సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు, పోలీసులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్ ఐ బండి మోహన్

హుజూర్ నగర్ జనవరి05 (వాయిస్ టుడే ప్రతినిధి): త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో హుజూర్ నగర్ ఎస్.ఐ బండి మోహన్ మున్సిపల్ సిబ్బందితో కలిసి సోమవారం పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో హుజూర్ నగర్ పురపాలక సంఘ పరిధిలో గల 28 వార్డులలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలు,వాటిలో గల వసతులను భద్రత ఏర్పాట్లను పరిశీలించామన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా. తగిన జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ సేవా అవార్డు పొందిన సిఐ టీ కరుణాకర్

హుజురాబాద్ జనవరి 5 (వాయిస్ టుడే): హుజురాబాద్ టౌన్ సిఐ టీ కరుణాకర్ ప్రజలకు తాను అందించిన సేవలకు గాను పోలీస్ శాఖలో రాష్ట్రస్థాయి ఉత్తమ సేవా అవార్డు పొందిన సందర్భంగా హుజురాబాద్ బీసీ జేఏసీ అధ్యక్షుడు సందేల వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ బీసీ బిడ్డగా సిఐ కరుణాకర్ రాష్ట్రస్థాయి అవార్డు పొందడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ హుజురాబాద్ టౌన్ కు రాష్ట్రస్థాయిలో గొప్ప కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో ఇక ముందు కూడా ఆయన సమాజంలోని బడుగు బలహీన వర్గాల ప్రజల పట్ల ప్రేమ, ఆదరాభిమానంతో మెదలుతూ అట్టడుగు స్థాయి ప్రజలకు సమాన న్యాయాన్ని అందిస్తూ తమ వృత్తికి వన్నెను తీసుకొని వస్తూ జాతీయ స్థాయి ఉత్తమ అవార్డు గ్రహీతగా ఎదగాలని, హుజురాబాద్ కీర్తి పతాకాన్ని జాతీయస్థాయిలో ఎగురవేయాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయం చైర్మన్ కొలిపాక శంకర్, ఏఎంసి డైరెక్టర్ బండారి సదానందం, మాజీ సర్పంచులు బింగి కర్ణాకర్, పంజాల రామ్ శంకర్ గౌడ్, తాళ్లపల్లి రమేష్, మాజీ కౌన్సిలర్ తాళ్ల పెల్లి శ్రీనివాస్, పూలే కమిటీ అధ్యక్షుడు ఇప్పలపల్లి చంద్రశేఖర్, జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, ఆకుల సదానందం, భారత ప్రభాకర్, చీకట్ల సమ్మయ్య, మార్త రవీందర్, ఎర్ర బొజ్జ నారాయణ, తాటిపాముల కనకయ్య, ప్రతాప సందీప్, మాడుగుల ఓదేలు , రామ్ సారయ్య, దొంత హరికిషన్, మామునూరి ప్రవీణ్ కుమార్, బొంగోని వెంకటయ్య, గాజర్ల బుచ్చిరాజం, పెద్దపేట రమేష్, జై ప్రభాకర్, గోస్కుల మధుకర్, గరవేణ శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## పటేల్ క్రికెట్ లీగ్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, జనవరి 5 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణంలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో నిర్వహించనున్న మున్నూరు కాపు పటేల్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ వాల్ పోస్టర్‌ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గతంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో రెండు సార్లు విజయవంతంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఈసారి వేములవాడ పట్టణంలో మరింత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా 50కి పైగా క్రికెట్ జట్లు ఈ పోటీల్లో పాల్గొననున్నాయని వెల్లడించారు. ఈ టోర్నమెంట్‌ను క్రీడాభిమానులు, యువత సహకారంతో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర పటేల్ యువత పెద్ద సంఖ్యలో హాజరవుతున్న నేపథ్యంలో వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. వేములవాడలో ఈ స్థాయిలో రాష్ట్ర, అంతర్రాష్ట్ర జట్లతో టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం. ఈ పోటీలు విజయవంతంగా సాగాలని, క్రీడాకారులందరికీ నా శుభాకాంక్షలు," అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు చిలుక రమేష్ , వంగల రమేష్ పటేల్ , డిటి అంజయ్య పటేల్ , యువజన నాయకులు పాల్గొన్నారు.




## పాఠశాల విద్యార్థుల భద్రత డ్రైవర్లదే

### - మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కంచి వేణు

హుజురాబాద్ జనవరి 5 (వాయిస్ టుడే): హుజురాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా మాసోత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లకు, క్లీనర్లకు రోడ్డు భద్రతా నియమాలపై ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కంచి వేణు డ్రైవర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల వాహనాలను నడిపే డ్రైవర్లు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, వందలాది మంది చిన్నారుల ప్రాణాలు మీ చేతుల్లో ఉంటాయనే విషయాన్ని నిరంతరం గుర్తుంచుకోవాలని సూచించారు. రహదారి నిబంధనలు కేవలం జరిమానాల కోసం కాదని, ప్రతి ఒక్కరి ప్రాణ రక్షణ కోసమని ఆయన స్పష్టం చేశారు. డ్రైవర్లు విధి నిర్వహణలో ఉన్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు వాడకూడదని, అతివేగం మరియు అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ముఖ్యంగా జంక్షన్ల వద్ద, మలుపుల వద్ద పాదచారులను గమనిస్తూ వాహనాలను నియంత్రిత వేగంతో నడపాలని కోరారు. ప్రతి పాఠశాల వాహనానికి ప్రభుత్వం సూచించిన విధంగా అన్ని రకాల పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉండాలని, వాహనంలో అగ్నిమాపక యంత్రాలు మరియు ప్రథమ చికిత్స కిట్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. డ్రైవర్లకు కంటి చూపు సమస్యలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, శారీరక, మానసిక దృఢత్వంతో ఉన్నప్పుడే స్టీరింగ్ పట్టాలని హితవు పలికారు. విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా డ్రైవర్ల ప్రవర్తనను, వాహనాల కండిషన్‌ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బందితో పాటు పట్టణంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల డ్రైవర్లు మరియు నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజన్న మాజీ ప్రధాన అర్చకులు అప్పాల భీమాశంకర్ మృతి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంతాపం



వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి): వేములవాడ ?శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం రిటైర్డ్ ప్రధాన అర్చకులు మరియు స్థానాచార్యులు శ్రీ అప్పాల భీమాశంకర్ శివైక్యం చెందడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ?స్వామివారి సేవలో నిత్యం నిమగ్నమై, భక్తులలో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించిన మహోన్నత వ్యక్తి మనల్ని విడిచి వెళ్లడం తీరని లోటని ఆయన పేర్కొన్నారు. భీమాశంకర్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఆది శ్రీనివాస్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రుద్రవరంలో చల్మెడ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి 50 మంది కార్యకర్తల చేరిక



వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీలోకి చేరికల పర్వం జోరుగా కొనసాగుతోంది. సోమవారం వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామానికి చెందిన దాదాపు 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీని వీడి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మనరసింహారావు సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పచిమట్ల తిరుపతి, అనుముల మల్లేశం, పెంటల రాజిరెడ్డి, కూతురు నరేష్, అనుముల బాలయ్య, పార్వతి రవి తదితరులు మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పార్టీ ఎంతో పటిష్టంగా ఉందని, రాబోయే కాలంలో బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేటీఆర్ నాయకత్వంలో, నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మనరసింహారావు ఆధ్వర్యంలో వేములవాడ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందనే విశ్వాసంతోనే తాము పార్టీలో చేరుతున్నట్లు వారు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, సీనియర్ నాయకులు మ్యాకల రవి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నడిగొట్ల హరికృష్ణ, రుద్రవరం సర్పంచ్ ఊరడీ సునీత - రాజిరెడ్డి, ఉపసర్పంచ్ బెజుగం మహేష్, వార్డు సభ్యులు అలిపిరి సురేష్, సంతపురీ లావణ్య - మహేందర్ రెడ్డి, బాణాల రాజు, గుండెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు కట్ట తిరుపతి, తునికి నరేష్, తాడేం లాచయ్య, గుండెలి రాజు, కట్ట ఎల్లయ్య, కుశ మల్లయ్య, ఏల్లా రాంరెడ్డి, పచిమట్ల శ్రీనివాస్, వంకాయల నరేష్, ఎరుగొక్కుల దేవయ్య, కూతురు బక్కయ్య, బత్తుల శ్రీనివాస్, వంకాయల గట్టయ్య, కుశ రాజిరెడ్డి, ఎరుకల మల్లారెడ్డి, పార్వతి అంజయ్య, చిత్కూరు అశోక్, ఎరుకల లచిరెడ్డి తదితరులు పాల్గొని పార్టీలో చేరిన వారికి సాదర స్వాగతం పలికారు.

## వేములవాడను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలి!

### అసెంబ్లీలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి) : దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని కేంద్రంగా చేసుకొని పర్యాటక రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారు అన్నారు. శాసనసభలో టూరిజం శాఖపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, వేములవాడలో పర్యాటకాభివృద్ధికి ఉన్న అపార అవకాశాలను వివరించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ ఆలయ అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ.150 కోట్ల నిధులు వెచ్చిస్తూ విస్తరణ పనులు ఊపందుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ దేవదాయ శాఖ మంత్రి,ఉమ్మడి జిల్లా మంత్రులు సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు.

ప్రతి శుక్ర, శని, ఆదివారాలతో పాటు సోమవారం రోజున కూడా వేములవాడకు 50 వేల నుంచి లక్ష వరకు భక్తులు తరలివస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టూరిజం శాఖ ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. వేములవాడ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తే భక్తులకు మరింత ఆకర్షణగా ఉంటుందన్నారు. అలాగే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సమీపంలోని నాంపల్లి గుట్టకు రోప్‌వే ఏర్పాటు చేస్తే పర్యాటకులకు ప్రత్యేక అనుభూతి కలుగుతుందని చెప్పారు. ఆ ప్రాంతం ఎత్తైన ప్రదేశం కావడంతో అక్కడ ఒక ఎయిర్‌క్రాఫ్ట్ మోడల్ ఆకర్షణ కూడా ఏర్పాటు చేయవచ్చని సూచించారు. మిడ్ మానేరు డ్యామ్‌లో కూడా బోటింగ్‌కు విశేష అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం సిరిసిల్ల వద్ద నిరుపయోగంగా ఉన్న బోటును అక్కడికి తరలించి, అదనపు బోట్లు ఏర్పాటు చేస్తే వేములవాడకు వచ్చే భక్తులకు మరింత పర్యాటక అనుభవం లభిస్తుందన్నారు. వేములవాడలో నిర్మించిన హరిత హోటల్ సరైన ప్రమాణాలతో లేకపోవడంతో భక్తులు ఆశించిన స్థాయిలో వినియోగించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నూతన ప్రమాణాలతో పునర్నిర్మాణం చేసి అదనపు సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## మచ్చ సైదులు చిత్రపటానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ జనవరి 5 (వాయిస్ టుడే): మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బా.రా.స సర్పంచ్ అభ్యర్థి మచ్చ సైదులు దశదినకర్మను కుటుంబ సభ్యులు స్వగృహం నందు సోమవారం నిర్వహించారు.. ఇట్టి దశదినకర్మకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ హాజరై మచ్చ సైదులు చిత్రపటానికి పూలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సైదులు మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు నేను మీకు అండగా ఉంటానని భరోసానిచ్చారు.ఆర్థిక సహాయం కింద ?20,000 నగదును కుటుంబ సభ్యులకు నల్లమోతు సిద్ధార్థ అందజేశారు. అయన వెంట జానపాటి శ్రీనివాస్, బుర్రి శ్రీనివాసరెడ్డి, మోదాల వెంకన్న, వేములపల్లి గ్రామ సర్పంచ్ పుట్టల సందీప్, దోరేపల్లి వెంకన్న, దొరేపల్లి కొండల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు మచ్చ సైదులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

